




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:302 గురువారం ,25-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం..

- ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నాం:
- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్లిహాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని చర్చించామని వెల్లడిలిసీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం రుషికొండపై ఉన్న 9 ఎకరాలకు గానూ 7 ఎకరాల్లో ఎలా నిర్మాణాలు చేయకూడదు..మిగిలిన 2 ఎకరాలు ఎలా వినియోగించాలన్న అంశంపై సుదీర్ఘంగా చర్చించాం- డిసెంబర్ 28న మరోసారి భేటీ.. కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు

అమరావతి : లక్ష్యం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3 భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను



చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు.






గుంటూరు పట్టణ ప్రజలకు...మరియు రాష్ట్ర ప్రజలకు వడ్డెర కుల బంధువులకు ముందుగా క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము గౌరవ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు గౌరవ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారు గౌరవ ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం..ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నాకు వడ్డెర జాతికి సేవ చేసే అవకాశం నాకు కల్పించినందుకు వారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ....రాష్ట్ర ప్రజలు , వడ్డెర కుల బంధువులు సుఖ సంతోషాలతోఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ...వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటూ...

- మీ..మల్లె ఈశ్వరరావు వడ్డెర చైర్మన్ - వడ్డెర కార్పొరేషన్ ఏపీ


## విద్యా ప్రమాణాలు మెరుగుకు

# "మన బడి - మన బాధ్యత"



**గుంటూరు, డిసెంబరు 24 లక్ష్యం న్యూస్**

పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుకు గుంటూరు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పట్ల అవగాహన కల్పించడం తద్వారా పది పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించడం లక్ష్యంగా "మన బడి - మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలో గల 185 ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి ఆయా పాఠశాలల పర్యవేక్షణ చేయుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. తొమ్మిది, పది విద్యార్థుల్లో మానసిక ఆందోళన తగ్గించడం, చదువు పట్ల ఏకాగ్రత కలిగించడం, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వాటిలో మంచి తర్ఫీదు ఇవ్వడం, అందులో ఉన్న భయం పోగొట్టడం, అదే సబ్జెక్టులో ఉన్నత విద్య అభ్యసించి అందులో నిపుణులుగా తయారు అయ్యే విధంగా మలచడం వంటి అంశాలు పట్ల దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రత్యేక అధికారులు మార్గదర్శిగా, కౌన్సిలింగ్ అందించడం చేస్తారు. వివిధ రంగాల్లో విజయాలు సాధించిన వ్యక్తుల జీవిత చరిత్రలు తెలియజేస్తూ ప్రేరణ కలిగించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విద్యార్థులు సరైన అవగాహన లేక అనేక అవకాశాలు చేజార్చుకుంటున్నారన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం, సూచనలు, సలహాలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడం వలన భవిష్యత్తుకు గట్టి పునాది పడుతుందన్నారు. అందుకే "మన బడి - మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తూ జిల్లా



అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని అన్నారు. అధికారులు స్వీయ అనుభవాలు కూడా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచడం, మానసిక స్థైర్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ



మానవాళిని సన్మార్గంలో నడిపించేవి క్రీస్తు బోధనలురాష్ట్ర మరియు జిల్లా ప్రజలకురాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. 'దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నామని. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారని. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు ఉన్నాయన్నారు... ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

## పాస్టర్లకు రూ.51 కోట్ల వేతన బకాయిలు చెల్లించాం

- క్రీస్తు మార్గం అందరికీ అనుసరణీయంకుల, మతాలకు అతీతంగా అర్హులకు పథకాలు
-సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**అద్దంకి: లక్ష్యం న్యూస్**


ఏసుక్రీస్తు అనుసరించిన మార్గం అందరికీ అనుసరణీయమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. బుధవారం నాడు అద్దంకి నియోజకవర్గం స్థాయిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లకు మంత్రి గొట్టిపాటి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్రైస్తవుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరగానే పాస్టర్లకు



చెల్లించాల్సిన రూ.51 కోట్ల గౌరవ వేతన బకాయిలను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు అందించినట్లు ఆయన గుర్తు చేశారు.













# 24 గంటల్లో పాస్టర్లకు రూ.51 కోట్లు విడుదల

**– ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**



**మంగళగిరి,తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం. లక్ష్యం న్యూస్**

క్రైస్తవుల సంక్షేమం అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని... అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8427 మంది పాస్టర్లకు రూ.51 కోట్లు విడుదల చేసినట్టు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులందరికీ తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు. రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు క్రైస్తవ సోదరులందరి కుటుంబాల్లో ఎంతో ఆనందదాయకమైన వేడుకలు మనం చూస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో ప్రధాని మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ లు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేశారు.

పెన్షన్లు రూ.4 వేలకు పెంచింది. దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక రోగులకు రూ.10 వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉంటే రూ.15 వేల పెన్షన్ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ప్రభుత్వం మనదే. క్రైస్తవులు ప్రభుత్వ పథకాలతో ఎంతో ఆనందంగా ఉన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు పథకంతో క్రైస్తవ సోదరులు కూడా ఎక్కువ ప్రయోజనం పొందారు. అలాగే చర్చీల నిర్మాణానికి, మరమ్మతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోంది. చంద్రబాబు క్రైస్తవ సోదరుల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకు అభినందనలు.

**క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని అడ్డుకున్న జగన్:**

క్రైస్తవులకు సంబంధించి తలమానికంగా ఉన్న క్రిస్టియన్ భవన్ క్రిస్టియన్ భవన్ కు 2019లో చంద్రబాబు గుంటూరులో రూ.16 కోట్లతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. కానీ జగన్ వచ్చాక ఆ క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని అడ్డుకున్నాడు. అందుకు కేటాయించిన రూ.16 కోట్లు రద్దు చేశాడు. వైసీపీ ప్రభుత్వంలో క్రిస్టియన్లకు సంబంధించిన అనేక పథకాలను రద్దు చేశాడు. గత ప్రభుత్వంలో క్రిస్టియన్లపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.10 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

**పాస్టర్ల గౌరవ వేతనం రూ.81 కోట్లు విడుదల**

నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో పాస్టర్లు కలిసి గౌరవ వేతనం అమలు చేయాలంటూ విన్నవించారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం గౌరవ క్రిస్టియన్ పాస్టర్లకు గతంలో రూ.30 కోట్లు ప్రస్తుతం రూ.51 కోట్లు విడుదల చేశారు. అంటే ఏడాదిలోనే రూ.81 కోట్లు పాస్టర్ గౌవర వేతనంగా ప్రభుత్వం చెల్లించింది. దాదాపుగా 8427 మంది పాస్టర్లకి రూ.51 కోట్లు రూ.5 వేల చొప్పున ఇవ్వడం జరిగింది. గతంలో 3,563 మంది క్రైస్తవులకు రూ.20 కోట్లు ఖర్చు పెట్టి సబ్సిడీ రుణాలు అందజేశాం. కూటమి ప్రభుత్వంలో క్రైస్తవులు ఎంతో ఆనందంగా ఉన్నారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.3 లక్షల ఇచ్చే పథకాన్ని వైసీపీ రద్దు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. చంద్రబాబు మొదటి నుంచి క్రైస్తవుల ఆపద్బాంధవుడిలా ఉన్నారు. విదేశీ విద్య ద్వారా 150 మంది క్రైస్తవ సోదరులకు అవకాశం కల్పించాం. వైసీపీ హాయంలో ఈ పథకాన్ని నిర్వీర్యం చేశాడు. నేడు కూటమి ప్రభుత్వంలో క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం తరపున మరోసారి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో పి.వి సింధు



**శ్రీకాళహస్తి డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు కేతు సర్ప దోష నివారణ పూజలను భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఒలంపిక్ పతకాల విజేత పూసర్ల వెంకట సింధు. కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు.బుధవారం రాహుకాల సమయం లో సహస్ర లింగం వద్ద రూ 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మన్ కొట్టె సాయి స్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు పి. వి సింధు కు చైర్మన్ కొట్టె సాయి అందజేశారు.

# కోటావీధి రస్తాను విస్తరణ పనులు చేయండి...

హ్వాళగుంద లక్ష్యం న్యూస్

మండలం కేంద్రంలో బుధవారం బస్టాండ్ నుండి వెళ్లే ఇరుకుగా ఉన్న కోట వీధి రాస్తాను విస్తరణ పనులను వెంటనే చేయాలని వార్డ్ సభ్యుడు గడియ రుద్ర గౌడ్ ప్రభుత్వ, ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. అసలే ఇరుకు ఉన్న రోడ్డు మార్గంలో అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేయడంతో అటు ఇటుగా రాకపోకలకు చాలా అంతరాయం కలుగుతుంది. ఈ విషయం గురించి గతంలో అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో రాకపోకలు పంపించు పోతున్నాయి స్తంభించిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇరుకుగా ఉన్న కోటా వీధి వస్తాను వెంటనే విస్తరణ పనులు చేపట్టి వెడల్పుగా చేయాలని అన్నారు

# జగన్ పాలనలో తిరుమలలో మహాపాపాలు

- పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది
- దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు
- భక్తుల సౌకర్యాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించింది
- అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారు
- కూటమి ప్రభుత్వం పని తీరుపై ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుంది
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**మంగళగిరి, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం. లక్ష్యం న్యూస్**

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అక్రమాలు, మహాపాపాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహారాలు జరిగాయని, అవన్నీ ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని గుర్తుచేశారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు, హిందువులందరూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంకటేశ్వర స్వామి దర్శనానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భక్తుల సౌకర్యాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు.గతంలో తిరుమలలో జరిగిన అక్రమాలపై ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అవగాహనకు వస్తున్నారని, అప్పట్లో టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా వ్యవహరించిన భూమా కరుణాకర్ రెడ్డి పాత్రకు సంబంధించిన అంశాలు కూడా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున వాటిపై ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నప్రసాదాలు, కాటేజీలు, ఇతర సేవలలో జరిగిన అక్రమాలను వెలికి తీస్తున్నామని, ఇకపై ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి సహా అన్ని పదార్థాలను తప్పనిసరిగా పరీక్షించిన తరువాతే వినియోగిస్తున్నామని తెలిపారు. దాతలు అందించే వస్తువులైనా సరే నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాతే స్వీకరిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున 'వైకుంఠం దర్శనం' ద్వారా 90 శాతం పైగా సామాన్య భక్తులకు దర్శన సౌకర్యం కల్పించే చారిత్రాత్మక నిర్ణయం కూటమి ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. తిరుమల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ, సంబంధం లేని ఆరోపణలను కొందరు గత ప్రభుత్వ నేతలు మీడియాకు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ వంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు అతిపెద్ద తప్పుగా ప్రజలు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, మంచి పరిపాలన అందిస్తున్నామని చెప్పారు.డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు, పరిశ్రమల పెట్టుబడులు, సీఐ సదస్సుల ద్వారా కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఒక విశ్వసనీయ పెట్టుబడి గమ్యస్థానంగా మారుతోందని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇస్తూ పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు.కొత్త పోర్టులు, షిప్ బిల్డింగ్ యార్డులు, ఐదు కొత్త విమానాశ్రయాల నిర్మాణ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, నెల్లూరు ప్రాంతంలో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. పెట్టుబడిదారులను భయపెట్టే విధంగా ప్రతిపక్ష నేతలు మాట్లాడటం దురదృష్టకరమని, ఇలాంటి బెదిరింపులకు ఇన్వెస్టర్లు భయపడరని స్పష్టం చేశారు.ప్రజలు ఇప్పటికే వైఎస్సార్ పార్టీని తిరస్కరించారని, 150 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్య రాజకీయాలకు చోటు లేదని, ప్రజలే అన్నిటిని గమనిస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్‌అండ్‌బీ శాఖను పునరుజ్జీవింపజేసి, ఒక్క ఏడాదిలోనే మూడు వేల కోట్ల రూపాయల విలువైన రహదారి పనులకు అనుమతులు తెచ్చామని తెలిపారు. గుంతలు లేని రహదారుల లక్ష్యంతో సంక్రాంతి నాటికి ప్రధాన పనులు పూర్తి చేస్తామని, జూన్ చివరికి అన్ని పెండింగ్ రహదారులను పూర్తి చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతాలు తీసుకోవడం సరైంది కాదని, సమస్యలపై చర్చించాలంటే సభకు రావాలని ప్రతిపక్షానికి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, సంక్షేమం%–%అభివృద్ధి రెండింటిలోనూ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం సహాయనిధి

## పేదల పాలిట సంజీవిని : మంత్రి నారాయణ

- కార్పొరేషన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- 29 మందికి 22,42,308 రూపాయల చెక్కులను అందించిన మంత్రి

**గుంటూరు డిసెంబర్ 24 (లక్ష్యం న్యూస్)**

పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాంసీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు ..29 మందికి 22 ,42 ,308 రూపాయల చెక్కులు అందచేశారు.. .సీఎంఆర్ఎఫ్ మంజూరుకు సహకరించిన మంత్రి నారాయణకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ...సీఎం చంద్రబాబు పదికాలాలపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు..అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు.సీఎం సహాయనిధి పేదలపాలిట సంజీవనిలా మారిందన్నారు..పేదల ప్రాణరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందన్నారు..అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తోందన్నారు..దరఖాస్తు చేసుకొన్న వారందరికీ సీఎం సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు...సిటీ నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో 292 మందికి 3 కోట్లా 2 లక్షల 12 వేల 700 రూపాయల చెక్కులు అందచేసామని..పేదల సంక్షేమానికి సీఎం



చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు..మాటమీద నిలబడే ప్రభుత్వం మాదని.. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు... ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ ,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి ,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి సంబరాలు గ్రాండ్ గా నిర్వహించాలి



**నగర పాలక సంస్థ, గుంటూరు డిసెంబర్ 24 (లక్ష్యం న్యూస్)**

2026 జనవరి లో జరగనున్న సంక్రాంతి సంబరాలు గ్రాండ్ గా నిర్వహించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు,పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల శాసన సభ్యులు మహమ్మద్ నసీర్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు మరియు నగర కమిషనర్ పులి శ్రీనువాసులు గార్లతో ఆయన ఛాంబర్ నందు సమావేశం నిర్వహించి, సంక్రాంతి సంబరాలు మరియు నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగంతి పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు నగరంలో వేగవంతంగా జరుగుతున్నాయని, ఇప్పటికే 5 వందల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించడానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులు నిర్వహించడానికి అనుమతులు తీసుకున్న కాంట్రాక్టర్లు నిర్దేశిత సమయానికి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి సంబరాలను నగరంలోని ఎన్టిఆర్ స్టేడియం లో నిర్వహించడానికి అధికారులు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రానున్న కాలంలో గుంటూరు తూర్పు మరియు పశ్చిమ నియోజకవర్గాలలో విడి విడిగా సంక్రాతి సంబరాలు నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అనధికారికంగా నిర్వహిస్తున్న హోల్ సెల్ మార్కెట్ తొలగించుటకు చర్యలు తీసుకోవాలని, వేలం పాట ద్వారా షాపులను దక్కించుకొని నగర పాలక సంస్థకు రుసుము చెల్లించని షాపులకు వెంటనే రీ ఆక్షన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్రాంతి పండుగ అనంతరం ఎన్టిఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సి. హెచ్ శ్రీనివాస్, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జ యస్.ఈ సుందర్రామి రెడ్డి, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ శాంతి కళ, మేనేజర్ బాలాజీ బాష, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దేవుడి ఆస్తులను కూడా జగన్ వదల్లేదు

**– టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మీడియా సమావేశం వివరాలు**



**మంగళగిరి, ఎన్టీఆర్ భవన్ లక్ష్యం న్యూస్**

గత ప్రభుత్వ హాయాంలో దోపిడిలకు, కబ్జాలే కాకుండా దేవుడి ఆస్తులను కూడా జగన్ రెడ్డి వదల్లేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ గారు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం, అలాగే అనుబంధ దేవాలయాలపై 2019 నుంచి 2024 మధ్య జరిగిన పరిణామాలను పరిశీలిస్తే, అనేక అనుమానాలు, ప్రశ్నలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. అప్పటి పాలక వ్యవస్థలో కీలక బాధ్యతల్లో ఉన్న వ్యక్తుల పాత్రపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది. కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలను గాయపరిచేలా జరిగిన వ్యవహారాలు జరిగాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల నిర్వహణ ఎలా జరిగింది? నిజంగా ఆలయాల పరిరక్షణ జరిగిందా? లేక అధికార దుర్వినియోగానికి అవి వేదికలయ్యాయా? అనే ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయి. పరకామణి అంశం, కల్తీ నెయ్యి వ్యవహారం, పట్టు వస్త్రాల కొనుగోళ్లలో అవకతవకలపై వచ్చినవన్నీ ఇంకా ప్రజల జ్ఞాపకాలలోనే ఉన్నాయి. ఈ ఘటనలన్నింటిని ప్రజలు పూర్తిగా మర్చిపోకముందే, మరో తీవ్రమైన అంశం ఇప్పుడు చర్చకు వచ్చింది. తిరుపతిలో అత్యంత పురాతనమైన గోవిందరాజ స్వామి దేవాలయం గురించి మాట్లాడుకుంటే, ఇది కేవలం ఒక ఆలయం కాదు. చరిత్ర ప్రకారం, సుమారు 900 సంవత్సరాల క్రితం శ్రీ రామానుజాచార్యులు స్థాపించిన ఈ దేవాలయం ఏర్పడిన తర్వాతే తిరుపతి ఒక పట్టణంగా ఎదిగింది. వెంకటేశ్వర స్వామి వారికి సోదరుడిగా భక్తులు కొలిచే గోవిందరాజ స్వామి ఆలయం, కోట్లాది మంది హిందువుల ఆరాధనకు కేంద్రం. అటువంటి చారిత్రాత్మక ఆలయంపై కూడా వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. బంగారు తాపడం పేరుతో టిటిడి ట్రెజరీ నుంచి భారీగా బంగారం డ్రా చేయడం, అందులో పూర్తిగా వినియోగించకపోవడం వంటి అంశాలపై స్పష్టత లేదని హిందూ సంఘాలు, భక్తులు ప్రశ్నిస్తున్నాయన్నారు. నిజంగా ఎంత బంగారం వినియోగించారు? మిగిలిన బంగారం పరిస్థితి ఏంటి? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం రాలేదు. ఇదే సమయంలో, గోవిందరాజ స్వామి ఆలయ గోపురంపై ఉన్న సుమారు 30 పురాతన విగ్రహాల అంశం మరింత సంచలనం రేపుతోంది. దేవేంద్రుడు, యముడు, కుబేరుడు, వరుణుడు, గరుడు, నరసింహ స్వామి, వరాహ స్వామి వంటి విగ్రహాలు గతంలో ఉన్నాయని ఫోటోలు ఉన్నాయి. కానీ పునర్నిర్మాణం అనంతరం అవి కనిపించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అవి ఎక్కడికి వెళ్లాయి? తొలగించారా? ధ్వంసమయ్యాయా? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదన్నారు. ఈ అంశంపై 2023లోనే తిరుక్షేత్రాల రక్షణ సమితి వంటి హిందూ సంస్థలు అప్పటి అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఆలయ నిర్మాణంలో ఆగమ శాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, విగ్రహాలకు నష్టం జరుగుతోందని అప్పుడే హెచ్చరించారని ఆరోపణలు వచ్చాయన్నారు. అయినా ఆ ఫిర్యాదులను పట్టించుకోలేదనే భావన ప్రజల్లో బలంగా ఉంది. ఇంకో కీలక అంశం ఏమిటంటే, బంగారంతో పాటు వేల కిలోల కాపర్ కూడా ట్రెజరీ నుంచి డ్రా చేయబడిందని పత్రికలలో కథనాలు వచ్చాయి. ఆ కాపర్ ఎంత వాడారు? ఎంత మిగిలింది? దాని లెక్కలు ఎక్కడ ఉన్నాయి? అన్న సందేహాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఆలయాల పనుల్లో నిబంధనల ప్రకారం ఫోటోలు, వీడియోలు తీసి భద్రపరచాల్సి ఉంటే, అవి ఇప్పుడు ఎందుకు ప్రజలకు చూపడం లేదన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఈ మొత్తం వ్యవహారం చూస్తే, ఇది కేవలం ఒక నిర్మాణ పనుల వివాదం కాదు. ఇది దేవాలయాల పరిరక్షణ, భక్తుల విశ్వాసం, పాలకుల బాధ్యతకు సంబంధించిన అంశంగా మారింది. అప్పటి పాలకులు, అధికారులు ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోంది. ఇప్పుడు పాలన మారింది. ప్రభుత్వాలు మారితే పాత ఫిర్యాదులు, పాత ఫైళ్లు తెరుచుకోవడం సహజం. ఒకప్పుడు బయటకు రాని విషయాలు, ఇప్పుడు ఆధారాలతో బయటకు వస్తున్నాయన్న భావన ప్రజల్లో ఉంది. ఈ నేపథ్యంలో, గోవిందరాజ స్వామి దేవాలయం సహా తిరుక్షేత్రాలపై జరిగిన వ్యవహారాలపై సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కోట్లాది మంది హిందూ భక్తులు కోరుకుంటున్నారు. నిజంగా తప్పులు జరిగి ఉంటే, ఎవరు చేసినా బాధ్యత వహించాల్సిందే. దేవాలయాలు రాజకీయ ప్రయోగాలకు వేదికలు కావని సప్తగిరి ప్రసాద్ అన్నారు.


# మాంసం దుకాణాలపై పశుసంవర్ధక శాఖ ఆకస్మిక తనిఖీ.

అరకులోయ లక్ష్యం న్యూస్

మండల కేంద్రంలోని మాంసం దుకాణాలపై అరకులోయ మండల పశుసంవర్ధక శాఖ అధికారి శీనయ్య , సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.చికెన్ , మటన్ దుకాణాల్లో నిలువ ఉంటున్న మాంసాలు విక్రయిస్తున్నారని ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదు మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మాంసం దుకాణాల్లో తనిఖీ లు నిర్వహించారు.పలు దుకాణాల వద్దకు వెళ్లి నిబంధనలు పాటిస్తున్నారా లేద నిల్వ ఉంటున్న మాంసాలు విక్రయిస్తున్నార అని ఆరా తీశారు.నాణ్యత ప్రమాణాలు పరిశుభ్రత లేని దుకాణాల యాజమాన్యం పై అసహనం వ్యక్తం చేశారు.దుకాణాల్లో ఉన్నా మాంసపు ముక్కల నమున ను సేకరించి నాణ్యత నిర్ధారణ ల్యాబ్ కు పంపిస్తామని తెలిపారు.నాణ్యత లేని చికెన్ మటన్ మాంసాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈగలు, దోమలు రాకుండా దుకాణాల చుట్టూ జాలి అలాగే అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశంలో బ్లిచింగ్, వాడాలని అన్నారు.వారితో పశుసంవర్ధక శాఖ సిబ్బంది అనంత్, రఘునాథ్, రామ్ లాల్, రఘురాం, సంజీవ రావు, సాల్మన్, మహేష్, సాయి ,సాల్మన్, అభి, పాల్గొన్నారు.

# నిరుపమాన దేశభక్తి, సచ్ఛీలతకు నిలువెత్తు నిదర్శనం వాజ్‌పేయి

**-నేడు భారతరత్న మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి**
**-వాజ్ పాయ్ జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**




నిరుపమాన దేశభక్తి, సచ్ఛీలతకు నిలువెత్తు నిదర్శనం వాజ్‌పేయి..ఆరు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో అజాత శత్రువుగా పేరు గాంచిన భారత రత్నం అటల్ బిహారీ వాజపేయి. దేశంలోని ఘనమైన రాజనీతిజ్ఞుల్లో వాజపేయి ఒకరు. వాజపేయి జీవితం.. విలువల విశ్వసనీయతకు నిదర్శనం. దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నడిపిన ధీశాలి ఆయన. అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924న మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్ లో జన్మించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభ కు ఎన్నికైనారు. మధ్యలో 3వ మరియు 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికైనారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీ కి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996 లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998 లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999 లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. పోఖ్రాన్ అణుప్రయోగంతో దేశాన్ని పవర్ఫుల్ గా తీర్చిదిద్ది అగ్రరాజ్యానికి మనమేం తక్కువ కాదని నిరూపించిన నాయకుడు ఆయన.అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. ఆయన అనారోగ్య కారణాలవళ్ళ క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. 2005 డిసెంబర్ నెలలో ముంబై లోని శివాజీ పార్కులో జరిగిన భారతీయ జనతా పార్టీ సిల్వర్ జూబ్లీ ర్యాలీలో వాజపేయి క్రియాశీల రాజకీయాలనుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించాడు. తరువాతి సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయనని ప్రకటించాడు..ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం డిసెంబర్ 24, 2014 లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25 ను సుపరిపాలనా దినం గా భారత ప్రభుత్వం ప్రకటించింది. వాజ్‌పేయీకి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మార్చి 27 2015 న ప్రదానం చేశారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజ్‌పేయీకి భారత రత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజ్‌పేయీ నివాసానికి తరలి వచ్చారు.ఈయన ఆగస్టు 16, 2018 న తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందారు.

# ఢిల్లీలో మూడు రోజులు ఉంటే.. అలర్జీలు వచ్చాయి

## ఢిల్లీలో నేను ఉండలేను..నితిన్ గడ్కరీ

ఢిల్లీ డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్

దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ మొదటి స్థానంలో ఉంటుంది. అక్కడ ఏటా శీతాకాలం సమయంలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరస్థాయిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మూడు రోజులు ఢిల్లీలో ఉంటే.. కాలుష్యం కారణంగా అలర్జీలు వచ్చాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో తీవ్ర కాలుష్యానికి 40 శాతం రవాణా రంగమే కారణమని అంగీకరించారు. 'నేను రవాణా శాఖ మంత్రిని. 40 శాతం కాలుష్యానికి రవాణా రంగమే కారణం' అని తెలిపారు.'ఇది ఎలాంటి జాతీయవాదం..? శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కాలుష్యం పెరుగుతోంది. శిలాజ ఇంధన వినియోగాన్ని మనం తగ్గించలేమా..? సున్నా కాలుష్యానికి దారితీసే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ శక్తితో నడిచే వాహనాలను మనం ఎందుకు ప్రోత్సహించలేము..?' అని నితిన్ గడ్కరీ ప్రశ్నించారు. శిలాజ ఇంధనాల్ని దిగుమతి చేసుకోవడానికి ఏటా రూ.22 లక్షల కోట్ల ఖర్చు అవుతోందని.. ఇది ఆర్థిక భారమని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్, హైడ్రోజన్ వాహనాల వైపు మళ్లాలని సూచించారు.

**ఢిల్లీలో నేను ఉండలేను..**

కాగా, ఢిల్లీ కాలుష్యంపై గడ్కరీ గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. తాను రాజధాని నగరంలో రెండు లేదా మూడు రోజులకంటే ఎక్కువ ఉండలేనని అన్నారు. ఢిల్లీకి వస్తే.. ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుందని వ్యాఖ్యానించారు. 'నేను ఢిల్లీలో రెండు లేదా మూడు రోజులు మాత్రమే ఉండగలను. అంతకుమించి ఉండటం నావల్ల కాదు. ఢిల్లీలో అడుగుపెట్టగానే ఎప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుంది. అందుకే నేను వచ్చేటప్పుడే రిటర్న్ టికెట్స్ కూడా బుక్ చేసుకుంటాను. ప్రజలు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఢిల్లీలో కాలుష్యం కారణంగా సాధారణ ప్రజల ఆయుర్దాయం తగ్గింది. వాహనాలకు వినియోగించే శిలాజ ఇంధనాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలందరి ప్రధాన బాధ్యత' అని అన్నారు.

# విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు......

**- వెలుగులు నింపుతున్న మంత్రి లోకేష్ నిరంతర కృషి....**
**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ....**

ప్రకాశం లక్ష్యం న్యూస్

తాళ్లూరు లో కస్తూరిబాయ్ బాలికల వసతి గృహము (కె.జి.బి.వి) అంచనా విలువ 194.21 లక్షల రూపాయల తో ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని విద్యాభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి, కుటుంబాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి, దేశ సంపద అభివృద్ధి సాధ్యమని గుర్తించిన మన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని అందరం ముక్తకంఠంతో అభినందించాలన్నారు. ఉన్నత విద్య కలిగిన విలువలతో కూడిన వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉంటే ఎలా ఉంటుందో నిరూపించరన్నారు.విద్యాశాఖ మంత్రి విద్యాభివృద్ధికి పాఠశాలల్లో విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీచర్లను నిర్లక్ష్యంగా చూశారని పోస్టులను భర్తీ చేయలేదన్నారు. తెలుగుదేశం అంటే డీఎస్సీ, డిఎస్సీ అంటే తెలుగుదేశం ఇచ్చిన మాట ప్రకారం మంత్రి లోకేష్ మెగా డీఎస్సీ ని అందించి టీచర్ల నియామకం ఒక పండుగలాగా చేయడం జరిగిందన్నారు. పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ప్రతినెల 1వ తేదీ టీచర్లకు జీతాలు ఇవ్వడం కస్తూరిబాయ్ పాఠశాలల్లో సక్రమమైన ఆహారం అందించడం వంటి విద్య అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో అభివృద్ధి, సంక్షేమం, సాంకేతిక విప్లవం వైపు చకచక అడుగులు వేస్తున్నారన్నారు. విశాఖలో గూగుల్ క్వాంటం వ్యాలీ ఇలా అనేక సాఫ్ట్వేర్ కంపెనీలను తిరిగి రప్పించడం సాంకేతికతవైపు ఆంధ్ర రాష్ట్ర ని మళ్లించడం సాఫ్ట్వేర్ రంగాన్ని అభివృద్ధి చేయడం ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఉపాధి ఉద్యోగాల కల్పన ధ్యేయంగా మన ప్రభుత్వం ప్రయాణం చేస్తుందని అదే స్ఫూర్తితో మనం కూడా దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి ఎజెండాగా అనేక కార్యక్రవాలను ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు.కూటమి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించి అభిమానించాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, కస్తూరిబాయి పాఠశాల ప్రిన్సిపాల్ ఎంపీడీఓ, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, నియోజకవర్గ మండలాల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, కూరపాటి శ్రీను, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, రాష్ట్ర నాటక కలపరిషత్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర్రెడ్డి, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, రమేష్, వేణుబాబు, సాగర్, పిన్నక రమేష్, క్లస్టర్లు, యూనిట్ ఆ బూత్ ఇంచార్జిలు, మండలం లోని నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే.!

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ లక్ష్యం న్యూస్

నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నిధులను మంజూరు చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ అంటే పదవి కానే కాదు. ప్రజలు మీకిచ్చిన బాధ్యత మాత్రమేనని గుర్తుంచుకోవాలి. ప్రజలకు ఆపదొస్తే, కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదే. డాక్టర్లు, అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవాలి. మీ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుండాలి. చిరునవ్వుతో పలకరించడమే కాకుండా నడక, నడతలో మంచి తనం ఉండాలి. బీజేపీ గ్రామ సర్పంచ్ అంటే? ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకునేలా వ్యవహరించాలి. బాసిజం చేయాలని చూస్తే ప్రజల్లో వ్యతిరేకత మొదలైనట్లేనని గుర్తుంచుకోండి. అడ్డగోలు హామీలిస్తే ఇబ్బందుల్లో పడతారు. గ్రామాల్లో మొదట చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి. గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నయాపైసా ఇయ్యలే. రాబోయే కాలంలో నిధులిస్తుందనే నమ్మకం కూడా లేదు. అంతో ఇంతో నిధులిచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేది కేంద్రమే. పార్టీ గుర్తుతో ఎన్నికల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయం తెలిసే పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గెలిచిన వాళ్లంతా కాంగ్రెసోళ్లేనని గంప కింద కమ్మేస్తోంది. ఇకపై బీజేపీ సర్పంచులున్న 108 గ్రామాల అభివృద్ధికి నా మొదటి ప్రాధాన్యత. ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఆయా గ్రామాలను తీర్చిదిద్దుతా. ఎంపీ లాడ్స్ తోపాటు సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా. ప్రతి గ్రామంలో ఒక వాటర్ ప్లాంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నా. ప్రతి స్కూల్ లో టాయిలెట్లను నిర్మిస్తాం. ప్రతి గ్రామంలో విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత. అతి త్వరలో 9వ తరగతి చదివే విద్యార్థులకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేయిస్తా. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లేని పరికరాలను కూడా కరీంనగర్, వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేసిన. ఇకపై బీజేపీ సర్పంచ్ లు గెలిచిన గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందిస్తా.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. మేం మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందించేందుకు సిద్ధంగా ఉన్నా. అయితే తగిన సిబ్బందిని నియమించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ ఇస్తున్నా. రాబోయే నెల రోజుల్లో గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి. ఎలక్షన్ కోడ్ రాక ముందే నిధులు రిలీజ్ చేయాలి. ఆ తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నా. ఎన్నికల సాకుతో తప్పి?ంచుకోవాలనుకుంటే మాత్రం బీజేపీ పక్షాన తగిన గుణపాఠం చెబుతాం. కాంగ్రెస్ సర్కార్ ను నిద్రపోనివ్వం. ప్రభుత్వ మెడలు వంచి పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతాం. గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర నిధులను డైవర్ట్ చేసి పంచాయతీలను సర్వనాశనం చేసింది. ఈసారి ఆ పరిస్థితి రాకూడదంటే కేంద్ర నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతాం. ఈ విషయంలో బీజేపీతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచులు కూడా కలిసి రావాలని కోరుతున్నా. సర్కార్ మెడలు వంచి నిధులు తీసుకొచ్చే బాధ్యతను రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుంది. బీజేపీ సర్పంచులన్న గ్రామాలతోపాటు మిగిలిన గ్రామాల అభివృద్ధి విషయంలోనూ సహకరిస్తా. ఆయా గ్రామాల్లో గెలిచిన సర్పంచులు సైతం ఇగోలను పక్కనపెట్టి అభివృద్ధి విషయంలో కలిసి రావాలి. బీజేపీ పక్షాన గెలిచిన సర్పంచులు సైతం తమ గ్రామాల్లో ప్రత్యర్థి పార్టీలు బలపర్చిన అభ్యర్థులను కలుపుకుపోవాలి. అందరూ కలిసి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. గెలిచిన వాళ్లే కాదు,పార్టీ కోసం పోటీ చేసి ఓడిపోయిన నాయకులకు కూడా అభినందనలు చెబుతున్నా. పార్టీ బలపర్చిన అభ్యర్థులంతా గెలిపించుకునేందుకు పార్లమెంట్ కు వెళ్లకుండా అమిత్ షా నుండి అనుమతి తీసుకుని కరీంనగర్ లో మకాం వేసి ఏం చేశానో మీకు తెలుసు. కొంత మంది కార్యకర్తలు పోటీ చేయాలంటే నామినేషన్ వేయడానికి కూడా పైసల్లేని పరిస్థితి. అయినా 500 పంచాయతీల్లో పోటీ చేసి బీజేపీ ఉనికి చాటారు. ఓడినప్పటికీ వాళ్ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి నిధులు వెచ్చిస్తానని మాట ఇస్తున్నా. చివరగా నేను చెప్పేదొక్కటే. గెలిచాక సర్పంచుల ప్రవర్తనలో మార్పు రావొద్దు. ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నా.

# వినియోగదారుల హక్కులు మరియు రక్షణ చట్టంపై అవగాహన ప్రతి వినియోగదారునికి అవసరం



**చల్లపల్లి డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్**

వినియోగదారుల రక్షణ చట్టం 2019 మరియు హక్కులపై విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని 'దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్ర కుమార్ గంగిశెట్టి అన్నారు.'జాతీయ వినియోగదారుల దినోత్సవం' 24 డిసెంబర్ 2025 పురస్కరించుకుని చల్లపల్లిలో కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు యడ్లపల్లి లక్ష్మణరావు(బుజ్జి)గారి ఆధ్వర్యంలో వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెంట్రపాటి రవికాంత్ జిల్లా సెక్రెటరీ చింతగుంట తనోజ్, మట్టా రమేష్ మరియు స్థానిక వినియోగదారులు వ్యాపారులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ పై అప్రమత్తం అవశ్యం - ఎమ్మెల్యే






**బాపట్ల బ్యూరో డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్**

బాపట్ల జిల్లాలో సబ్ టైఫస్ మరణం చోటు చేసుకోవడంతో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజలకు కొన్ని సూచనలను చేశారు.స్క్రబ్ టైఫస్ పై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని బాపట్ల శాసనసభ్యులు అధికారులకు సూచించారు. కర్లపాలెం మండలం పెదపులు వారి పాలెం, చిలకల కాలనీలో ఒక యువకుడు ఈ వ్యాధితో మృతి చెందాడన్న వార్త తనను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో, విస్తృత స్థాయిలో సర్వే చేయాలని అన్నారు. ప్రతి ప్రాంతంలో వైద్య సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం అజాగ్రత్త చేయకుండా ప్రజలందరూ వైద్య సిబ్బందికి సహకరించాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో ఈ వ్యాధిని గుర్తిస్తే ఎటువంటి ప్రాణాపాయం ఉండదని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. ఈ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహనతో ఉండటమే ప్రధాన కర్తవ్యం గా భావించాలని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు.. వ్యాధికి సంబంధించి ఏమాత్రం లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని నరేంద్ర వర్మ నియోజకవర్గ ప్రజలను కోరారు. బాపట్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటంతో పాటు, వ్యాధి ప్రభలే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత వైద్య అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు విజ్ఞప్తి చేశారు.

# నైతిక విలువలతోనే యువత కు బంగారు భవిష్యత్...

## శాయన సంధ్య సన్మాన సభలో వక్తలు...



**మచిలీపట్నం డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్**

నైతిక విలువలతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు.శాయన వీరభద్రయ్య- వీర రాఘవమ్మ సేవా సమితి అధినేత రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీల రావు కుమార్తె శాయన సంధ్య( అమెరికా డెలాస్) సన్మాన కార్యక్రమం మంగళవారం ఉదయం మచిలీపట్నంలోని ఆర్కే కళాశాలలో ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే కళాశాల అధినేత డీసీఎంఎస్ చైర్మన్ జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ ఇతరులకు సాయం చేస్తే కలిగే సంతృప్తిని మించినది జీవితంలో మరేదీ లేదన్నారు. ఇతరులకు సాయం చేయాలనే తత్వం మనిషికి వున్న గుణాలలో అన్నిటికంటే గొప్ప గుణమన్నారు విద్యార్థులు చదువుతోపాటు సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు .ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగినా తండ్రి ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన శాయన సంధ్య మహిళా సమాజానికి ఆదర్శవంతంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. మంచి పనులు పట్ల శ్రద్ధ వహిస్తూ చెడును విస్మరిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణతో పెరిగి అమెరికాలో ఉన్నత శిఖరంలో ఉన్న శాయన సంధ్య నేటి బాలికలకు ఆదర్శం కావాలన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు సాయం చేస్తున్న సాయన సుశీలరావు ఆశయాలకు అనుగుణంగా ఆయన కుమార్తె సంధ్య సహకరించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. గత కొన్నేళ్ళుగా ప్రతినెలా ఇరువురు ప్రతిభ గల పేద విద్యార్థులకు ప్రోత్సహక నగదు బహుమతులు అందిస్తున్న సుశీలరావుకు తన వంతుగా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న సంధ్య గొప్ప గుణవంతురాలు అన్నారు .ఆమె చేతుల మీద ఈరోజు మచిలీపట్నం ఆర్కే కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి పి వెంకట రమణకు అలాగే విజయనగరంలో బీటెక్ చదువుతున్న మచిలీపట్నంకు చెందిన విద్యార్థిని ఆరేపి వాసవికి తలో అయిదు వేల రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందించడం హర్షణీయమన్నారు. సన్మాన గ్రహీత శాయన సంధ్య మాట్లాడుతూ అన్నిటికంటే చదువు మనిషికి మంచి పవర్ లాంటిదన్నారు . చదువు అనే పవర్ వుంటే అది మనిషి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు .మంచి చదువు జీవితంలో రాణించడానికి అనుకున్నది సాధించడానికి దోహదపడుతుందన్నారు. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా చదువు అనే బ్యాగ్రౌండ్ ఉంటే వారి ఎదుగుదలను ఎవరు ఆపలేరన్నారు . విద్యార్థుల దగ్గర ఎడ్యుకేషన్ అనే పవర్ ఉంటే వారికి మరే బ్యాగ్రౌండ్ అవసరం లేదన్నారు. ఎడ్యుకేషన్ బ్యాక్ గ్రౌండ్ ఒకటే మనిషి సక్రమంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు . అందుకనుగుణంగా విద్యార్థులు తమవ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి పుస్తకాలు చదవడం మంచి భావాలను అలవరచుకోవడం ద్వారా అది సాధ్యపడుతుందన్నారు. మీరంతా బాగా చదవాలని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా సంధ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాయన సుశీల రావు,సచాయ్ హోటల్ అధినేత బండి సత్యనారాయణ, ఆర్కే కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు కె వి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపరలి డిసెంబర్ 24 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకులు కొల్లిపర రమేష్ అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి కొల్లిపర రమేష్ కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, ఎక్స్ ఎంపీటీసీ, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి కొల్లిపర రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

## వాజ్ పేయి కవిత్వం తెలుగులోకి అనువదించాలి

**పెదకాకాని, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్:**

సీనియర్ పార్లమెంటేరియన్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గొప్ప రాజకీయ నాయకుడేగాక మంచి కవి అన్ని, కవి, రచయిత తాతి నేని తులసి మోహన్ బుధవారం నాడో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 25 న వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆయన హిందీ కవిత్వాన్ని తెలుగులో కి అనువదించటానికి ప్రచురణ సంస్థలు . చొరవ చూపాలన్నారు. సాహిత్య అభిమానులకువాజ్ పేయి కవిత్వం ఆస్వాదించే అవకాశం కల్పించాలన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో... బంగారు భవిష్యత్తుకు ఇదే మార్గం

- మాదకద్రవ్యాలే యువతకు శత్రువు అవగాహనతోనే రక్షణ
- చెడు అలవాట్లకు చెక్.. మంచి భవిష్యత్తుకు సంకల్పం
- డ్రగ్స్ జోలికి వెళ్తే కలలు గల్లంతే
- యువతే దేశ సంపద డ్రగ్స్‌కు నో చెప్పాలి



**మంగళగిరి డిసెంబర్ 24 (లక్ష్యం న్యూస్)**

విద్యార్థులు చెడు దారుల్లోకి వెళ్లకుండా సక్రమమైన మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలనే లక్ష్యంతో “సంకల్పం” అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ చేయించారువిద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నార్త్ స్టెప్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరు గ్రామంలోని వీ జె డిగ్రీ కళాశాలలో “డ్రగ్స్ వద్దు బ్రో” అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ విద్యార్థులు గంజాయి, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు మాత్రమే కాకుండా మద్యం జోలికి కూడా వెళ్లరాదని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు వారి బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేస్తాయో అధికారులు విపులంగా వివరించారు. డ్రగ్స్ అలవాటు వల్ల చదువు, ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజంలో గుర్తింపు అన్నీ ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు.విద్యార్థులు చెడు దారుల్లోకి వెళ్లకుండా సక్రమమైన మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలనే లక్ష్యంతో “సంకల్పం” అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, డ్రగ్స్‌కు సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు లేదా 112, 100 నంబర్లకు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడొద్దు బ్రో” అనే నినాదంతో విద్యార్థులకు విస్తృతంగా సూచనలు, సలహాలు చేశారు. డ్రగ్స్ వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని, ముఖ్యంగా యువత చదువుపై దృష్టి కోల్పోయి భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. ఒకసారి మత్తు పదార్థాలకు బానిసలైతే వాటి నుంచి బయటపడటం కష్టమని, కుటుంబాలుసమాజం మొత్తం దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు..డ్రగ్స్ కారణంగా నేర ప్రవృత్తి పెరిగే అవకాశం ఉందని, చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. అందుకే విద్యార్థులు చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు..యువతే దేశ భవిష్యత్తు అని, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా మాత్రమే సమాజానికి ఆదర్శంగా నిలవగలరని అన్నారు.... విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.మంగళగిరి రూరల్ ఎస్సైలు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటం గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటన..

### ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి పరామర్శించిన పవన్ కళ్యాణ్ ..



**మంగళగిరి డిసెంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**

ఇండ్ల నాగేశ్వరమ్మకు 50వేలు నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి రూ.లక్ష రూపాయలు సాయం అందజేసిన పవన్...పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుండి రూ.5వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో నాగేశ్వరమ్మకి ఇస్తామని హామీ అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ. 3లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్ అందజేసిన పవన్ కళ్యాణ్..భవిష్యత్తులో అండగా ఉంటామని నాగేశ్వరమ్మకు హామీ ఇచ్చిన పవన్ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్ కి రావాలని చెప్పిన పవన్ కళ్యాణ్..

# మంగళగిరి గ్రామీణ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

- ప్రేమ - శాంతి సందేశమే మానవాళికి దిశానిర్దేశం
- శాంతి, సేవ, ప్రేమే క్రీస్తు చూపిన బాట
- ప్రేమ తత్వంతోనే సమాజానికి శాంతి



**మంగళగిరి డిసెంబర్ 24 (లక్ష్యం న్యూస్)**

మంగళగిరి గ్రామీణ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సెమీ క్రిస్మస్ వేడుకలకు మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ అధ్యక్షత వహించి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఫాదర్ సత్య ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం, శాంతి మార్గం సమాజానికి అవసరమని పేర్కొన్నారు......

**ఈ సందర్భంగా మంగళగిరి గ్రామీణ సీఐ బ్రహ్మం మాట్లాడుతూ,**

యేసుక్రీస్తు మానవాళికి అందించిన సందేశం విశ్వసోదరత్వమని తెలిపారు. ద్వేషం, హింస, అసహనం పెరుగుతున్న నేటి సమాజంలో క్రీస్తు చూపిన ప్రేమ మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. పేదల పట్ల కారుణ్యం, బాధితుల పట్ల సానుభూతి, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడడమే నిజమైన క్రైస్తవ విలువలని వివరించారు.....

**తాడేపల్లి సీఐ వీరేంద్ర మాట్లాడుతూ,**

యేసుక్రీస్తు తన జీవితాన్ని మానవాళి శ్రేయస్సుకోసం అంకితం చేశారని గుర్తు చేశారు. పాపులను కూడా క్షమించమని బోధించిన క్రీస్తు సందేశం నేటి తరం మనుషులకు మార్గదర్శకమని తెలిపారు. శాంతి, సమానత్వం, మానవతా విలువలు సమాజంలో నిలబడాలంటే క్రీస్తు బోధలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.....

**మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ,**

క్రీస్తు జన్మదినం సందర్భంగా ఆయన బోధించిన మానవతా విలువలు, సోదరభావం, శాంతి మార్గం ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలన్నారు..ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ వంటి శాశ్వత విలువలను అందించిన ఏసుక్రీస్తు సందేశం ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకమని ఆయన అన్నారు. క్రీస్తు బోధించిన ప్రేమ తత్వం సమాజంలో శాంతి కి బలమైన పునాదిగా నిలుస్తోందని పేర్కొన్నారు..స్నేహ మార్గాన్ని అనుసరిస్తూ పరస్పర గౌరవం, సహకార భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈర్ష్య, ద్వేషాలు సమాజాన్ని విభజించే శక్తులని, వాటికి దూరంగా ఉండి మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రేమతో కూడిన జీవన విధానమే ప్రపంచానికి నిజమైన శాంతిని అందిస్తుందని చిరుమామిళ్ల వెంకట్ స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై,శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.అనంతరం క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును డీఎస్పీ మురళీకృష్ణతో పాటు సీఐలు, ఎస్ఐలు కలిసి కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ ను గ్రామీణ సీఐ బ్రహ్మం, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లు ఘనంగా సత్కరించారు. డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ, ఎస్సై, తాడేపల్లి సిఐను శాలువాతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# జారిపడుతోన్న బండరాళ్లు

-ప్రమాద భరితంగా పానకాల స్వామి ఘాట్ రోడ్డు మార్గం
-పట్టీపట్టనట్లుగా దేవాదాయశాఖ అధికారులు



**మంగళగిరి డిసెంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**

రిటైనింగ్ వాల్ నిర్మించాలని భక్తుల వినతిమంగళగిరి కొండపై వేంచేసియున్న శ్రీ పానకాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డు మార్గంలో తరచూ బండరాళ్లు జారిపడుతోన్నాయి. దీంతో ఘాట్ రోడ్డు మార్గంలో రాకపోకలు సాగించే భక్తులు, వాహనదారులు బండరాళ్లు ఎక్కడ తమపై పడిపోతాయోనని భయాందోళనకు గురి అవుతున్నారు. ఘాట్ రోడ్డు నిర్వహణా లోపంతో ప్రమాద భరితంగా తయారవడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘాట్ రోడ్డు వెంబడి కొండకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే తమ ప్రాణాలను కాపాడిన వారవుతారని భక్తులు అంటున్నారు.ఎగువ సన్నిధిలో కార్లు పార్కింగ్ వద్ద అపరిశుభ్రతనిలిచిన మురుగునీటి తో దుర్వాసనకొండపై కార్లు పార్కింగ్ చేసే ప్రాంతంలో మురుగునీరు నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. నిలిచిన మురుగునీరు పచ్చగా మారడంతో పాటు దోమలు పెరిగి వ్యాప్తి చెందుతోన్నాయి. దీంతో ఎగువ సన్నిధికి వచ్చే భక్తులు కొంత అసహనానికి గురి అవుతోన్నారు. ఎంతో పవిత్రమైన ఆలయం శ్రీ పానకాల లక్ష్మీ నృసింహ స్వామి ఆవరణలో ఇలాంటి అపరిశుభ్రమైన దృశ్యాలు కనిపించడం బాధాకరమని, అధికారులు స్పందించి శుభ్రతా చర్యలు చేపట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు.కంపు కొడుతోన్న మరుగుదొడ్లు...ఆపై అక్రమంగా రుసుం వసూళ్లుమంగళగిరి కొండపై కొలువైన శ్రీ పానకాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి సంబంధించిన మరుగుదొడ్లు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు మరుగుదొడ్లు వినియోగించుకోవాలంటే రుసుం చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. మల,మూత్ర విసర్జన చేసే భక్తుల వద్ద నుంచి రూ.5 నుంచి రూ. 10 వరకూ అక్రమంగా వసూలు చేస్తోన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వెటకారపు మాటలతో చీదరించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఎగువ సన్నిధిలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పీడిత వర్గాల పక్షాన పోరాటాల శతాబ్దం - సీపీఐ



- అమర జీవుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా సీపీఐ శత వార్షికోత్సవాలు
- పోరాటాల చరిత్రతో ముందుకు శతాబ్దోత్సవాల్లో సీపీఐ ప్రజా పిలుపు
- పోరాటమే మార్గం శతాబ్దోత్సవాల్లో సీపీఐ సంకల్పం

**మంగళగిరి డిసెంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**

అమర జీవుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా పార్టీ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత వార్షికోత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటోంది. వందేళ్ల చరిత్రలో పేదలు, కార్మికులు, రైతులు, దళితులు, ఆదివాసీల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాడుతూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు..సమాజంలోని పీడిత, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం, హక్కుల రక్షణ కోసం నిరంతరంగా పోరాడిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)దేనని సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో సీపీఐ శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని రెండవ రోజు ఆత్మకూరు గ్రామంలో జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి జండా ఊపి ప్రారంభించారు. ముందుగా ఆత్మకూరు గ్రామం సెంటర్ వద్ద గల జెండాను కోట మాల్యాద్రి ఆవిష్కరించారు.అనంతరం అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ కార్మికులు, రైతులు, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీల సమస్యలపై సీపీఐ ఎప్పుడూ ముందుండి ఉద్యమాలు నిర్వహించిందన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైందని, అనంతరం దేశంలో భూసంస్కరణలు, కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో పార్టీ చారిత్రక విజయాలు సాధించిందని గుర్తు చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ పేదల హక్కుల కోసం జైలుశిక్షలు, లాఠీచార్జీలు ఎదుర్కొన్న చరిత్ర సీపీఐకి ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ విధానాలు కొనసాగాయని, శతాబ్ద కాలంగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు నాయకులు తెలిపారు.శతాబ్ద కాలంగా ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సాగిన సీపీఐ చరిత్రను నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజల మధ్యకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం, యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి ఆహ్వానించడం, ప్రజాసంఘాలతో సమన్వయం పెంచడం ద్వారా సీపీఐని మరింత ప్రజాసంఘటిత శక్తిగా తీర్చిదిద్దుతామని చిన్ని తిరుపతయ్య స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం సీపీఐ శతాబ్దోత్సవాలను ఉద్యమాత్మకంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు....మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మిక చట్టాల సడలింపులు, రైతాంగ సంక్షోభంపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.కార్మిక హక్కులను నిర్వీర్యం చేసే కొత్త చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టామని, రైతులకు గిట్టుబాటు ధరలు, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలనే డిమాండ్లతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.శత వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ద్వారా సీపీఐ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై చైతన్యం కల్పించడమే లక్ష్యమని వెల్లడించారు.ఈ ర్యాలీకి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎర్రజెండాలతో నినాదాలు చేస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. బైక్ ర్యాలీ ఆత్మకూరు గ్రామం నుండి పంచాయతీ సెంటర్ తెనాలి హైవే నుండి రేవేంద్రపాడు, చిలువూరు దుగ్గిరాల మీదగా తెనాలి చేరుకోనున్న బైక్ ర్యాలీ ఈ ర్యాలీలో ఆత్మకూరు గ్రామ సిపిఐ నాయకులు జాలాది విజయేందర్ రావు, జాలాది జయరాజ్, పంతగాని మరియదాసు, చాలాటి నవీన్, జాలాది శ్రీనివాసరావు, గజబలి వెంకటకృష్ణారావు, ఏడుకొండలు, శేషగిరిరావు, నాగరాజు,కాబోతు ఈశ్వర్ రావు,గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు,గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, కొల్లి రంగారెడ్డి, పుప్పాల సత్యనారాయణ, కేతినేని ఆగస్టు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అన్నవరపు ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వరరావు, రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, పడవల సత్యనారాయణ, జూట్రూ శంకర్రావు, కటారి జేసుదాస్, ఇంటూరు గోపిరాజు, బాపనపల్లి శ్రీనివాసరావు సిపిఐ నియోజకవర్గ, పట్టణ, గ్రామ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం ,25-12-2025

# అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించండి - ఏఐటియుసి




**కడప డిసెంబర్,24 (లక్ష్యం న్యూస్):**
కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఏఐటీయూసి ఎస్ మంజుల డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక హోచిమిన్ భవన్ యందు అంగన్వాడి యూనియన్ సమావేశం కే పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.మంజుల లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. గుజరాత్ హైకోర్టు తీర్పును గ్రాజ్యూటి సమాన పనికి సమాన వేతనం తీర్పును అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని వారు కోరారు.అంగన్వాడీలకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, సెంటర్ల నిర్వహణ భారంగా ఉన్న 4 యాప్‌లను కలిసి ఒకే యాప్ చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఈఎవీసఐ, పీఎఫ్ సౌకర్యం వర్తింపజేయాలని, వీఆర్ఎస్ తీసుకోవాడానికి అవకాశం కల్పించాలని, ఉద్యోగ విరమణ తరువాత జీతంలో కొంత భాగం పెన్షన్ గా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 18న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా మహాసభలు ప్రొద్దుటూరు లో జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు భారతి లక్ష్మీతులసి నాగేశ్వరీ శోభ లక్ష్మీ సునీత మల్లీశ్వరి లు పాల్గొన్నారు.

# నింగి నుంచే నిఘా డ్రోన్ కెమెరాలతో అత్యంత కట్టుదిట్టమైన పర్యవేక్షణ

- ◆కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలపై విస్తృత స్పెషల్ డ్రైవ్
- ◆అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ పార్టీలతో ఆకస్మిక దాడులు
- ◆చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు



**కడప బ్యూరో డిసెంబర్, 24(లక్ష్యం న్యూస్):**
కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవనం, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడులు కొనసాగుతున్నాయి.గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ, నేలపై పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూ గుర్తించే చర్యలు తీసుకుంటున్నారు. అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.బుధవారం బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, రాయల్ థియేటర్,రవి థియేటర్ వెనుక ప్రాంతం, నారాయణ కాలేజ్ పరిసరాలు తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విదేశీ ప్రయాణికులకు శుభవార్త

## అన్నమయ్య జిల్లాలో 'పాస్‌పోర్ట్ ఫిర్యాదుల పరిష్కార & వలసదారుల సౌకర్య కేంద్రం' ప్రారంభం.






- ❖పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో ఆలస్యంపై తక్షణ పరిష్కారం.
- ❖విదేశీ వలసదారుల సమస్యల నమోదు మరియు సహాయం
- ❖మోసపూరిత ఏజెంట్లపై కఠిన చర్యలు.

**రాయచోటి బ్యూరో డిసెంబర్,24 (లక్ష్యంన్యూస్):**
అన్నమయ్య జిల్లా ప్రజల సౌకర్యార్థం పోలీస్ శాఖ మరో ముందడుగు వేసింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారు, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి "పాస్‌పోర్ట్ ఫిర్యాదుల పరిష్కార మరియు వలసదారుల సౌకర్య కేంద్రాన్ని" రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ "మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే మా లక్ష్యం. అన్నమయ్య జిల్లా నుండి ఉపాధి కోసం, ఉన్నత చదువుల కోసం గల్ఫ్ దేశాలకు మరియు ఇతర విదేశాలకు వెళ్లే వారి సంఖ్య చాలా ఎక్కువ. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యల వల్ల సామాన్యులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. పారదర్శకమైన సేవలు అందించడమే కాకుండా, విదేశాల్లో ఇబ్బందులు పడే వలస కార్మికులకు ఈ కేంద్రం ఒక భరోసాగా నిలుస్తుంది." అన్నారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ"జిల్లా ప్రజలు పాస్‌పోర్ట్ సమస్యల కోసం ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.
ఈ ప్రత్యేక కేంద్రం ద్వారా పాస్‌పోర్ట్ దరఖాస్తుల పెండింగ్ సమస్యలను వేగంగా పరిష్కరిస్తాం. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో మోసపోయిన వలసదారులు లేదా విదేశాల్లో చిక్కుకుపోయిన వారి కుటుంబ సభ్యులు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తాం. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి రాయచోటి డి.ఎస్.పి యం.ఆర్. కృష్ణమోహన్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, పి.రాజా రమేష్, పి.వెంకటేశ్వర్లు, పలువురు సిఐలు, ఆర్ఐ లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 లో నాలుగవ రోజు పరుగుల వరద

## బౌండరీల వర్షం కురిపించిన చీతాస్ లెవెన్,చెలరేగి ఆడిన భీమ్స్ ఆర్మీ, బ్లాక్ కాప్స్ టీమ్ లు నాలుగవ రోజు నారా లోకేష్ క్రీడాప్రాంగణంలో అదేజోరు



**మంగళగిరి డిసెంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్4, మంగళగిరి బోగి ఎస్టేట్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పరుగుల వరద పారించిన క్రికెట్ జట్టులు, మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న విషయం విధితమే నాలుగవ రోజు బరిలో దిగిన మొదటి మ్యాచ్ బాప్టిస్ట్ పేట క్రికెట్ యూత్, నూతక్కి ఫ్రెండ్స్ యూత్ ల మధ్య జరుగగా విజయం సాధించిన బాప్టిస్ట్ పేట క్రికెట్ యూత్,రెండో మ్యాచ్ భీమ్స్ ఆర్మీ, జీఎస్ఆర్ లెవెన్ టీం ల మధ్య జరుగగా భీమ్స్ ఆర్మీ జట్టు విజయం సాధించింది,మూడవ మ్యాచ్ అండర్ లెవెన్ టీమ్, చీతాస్ లెవెన్ ల మధ్య జరుగగా ఫోర్లు, సిక్సర్ లతో చీతాస్ లెవెన్ జట్టు గెలుపొందింది,నాలుగో మ్యాచ్ నవులూరు నైట్ రైడర్స్ టీం, నారా పవర్ యూత్ ల మధ్య జరుగగా నారా పవర్ యూత్ జట్టు విజయం సాధించింది,ఐదవ మ్యాచ్ కొలనుకొండ కుర్రోళ్ళు బ్లాక్ కాప్స్ జట్టుల మధ్య జరగగా విజయం సాధించిన బ్లాక్ కాప్స్ జట్టు,ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన కూటమి నాయకులు, రేపు క్రిస్మస్ సందర్భంగా రెండు మ్యాచ్ లను మాత్రమే నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారుఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు

# లోక్ అదాలత్‌లో 90కి పైగా కేసుల పరిష్కారం

## మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌కు ప్రశంసా పత్రం



**మంగళగిరి డిసెంబర్ 24 (లక్ష్యం న్యూస్)**
గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ ప్రశంసా పత్రం అందుకున్నారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుని, లోక్ అదాలత్‌లో 90కి పైగా కేసులను పరిష్కారానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించినందుకు ఈ గౌరవం లభించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, రూరల్ ఎస్సై వెంకట్ అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ప్రశంసించారు. న్యాయ ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు న్యాయం అందేలా చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ప్రశంసా పత్రం అందుకున్న అనంతరం రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ, అంకితభావంతో పనిచేసినందుకే ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ప్రోత్సహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు, డీఎస్పీ మురళీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజల శాంతి, భద్రతలే లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# మంగళగిరి బాప్టిస్టు పేటలోని పట్టణ తెలుగు బాప్టిస్టు సంఘం వారి 90వ వార్షికోత్సవం



**మంగళగిరి డిసెంబర్ 24 ( లక్ష్యం న్యూస్)**
సందర్భంగా క్రిస్టమస్ శుభ దినాన్ని పురస్కరించుకొని బాప్టిస్టు యూత్ స్పోర్ట్స్ క్లబ్ (BYSC) ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఈ మ్యాచ్ లలో అవేంజర్స్ టీం గెలిపొంది ఛాంపియన్స్ గా నిలిచారు. ఈ మ్యాచ్ లకు రాజీవ్ కట్టేపోగు టీషర్ట్స్ మరియు ఛాంపియన్ ట్రోఫీని స్పాన్సర్ చేశారు. స్పోర్ట్స్ విషయంలో యువతను ప్రోత్సహించటంలో ప్రముఖ పాత్ర పోషిస్తాను అని ఆయన తెలిపారు. స్థానిక యువకులలో ఆటల నైపుణ్యంను ప్రోత్సహించడానికి ఈ పోటీలు నిర్వహించాము అని ఆర్గనైజషన్ వారు తెలిపారు. ఈ ఆటల పోటీలకు బాప్టిస్టు పేటలోని యూత్ వారు మరియు BYSC ఆర్గనైజషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వేయి గ్రీటింగ్స్ తయారుచేసిన చైల్డ్ ఆర్టిస్టులు



**తెనాలి డిసెంబర్ 24(లక్ష్యం న్యూస్)**
నూతన సంవత్సరం సందర్భంగా ఎన్.సి.ఆర్.ఎన్.ఎం. హెచ్. హైస్కూల్ విద్యార్థులు చిత్రలేఖనోపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ ఆధ్వర్యంలో హెచ్ఎం పఠాన్ కరిముల్లా పర్యవేక్షణలో విద్యార్థులు వంద మందికి పైగా పాల్గొని గ్రీటింగ్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కరీముల్లా క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులను అభినందించారు. బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ బొమ్మలంటే పిల్లలకు ప్రాణమని ఆ బొమ్మలను పెన్సిల్ తో స్కెచ్ పెన్సిల్ తో పెయింటింగ్స్ తో వేస్తే అద్భుతాలు సృష్టిస్తామని విద్యార్థులు నిరూపించారన్నారు. బొమ్మలు, ప్రకృతి దృశ్యాలు దేశ నాయకులు స్వచ్ఛభారత్ దేవుళ్ళ బొమ్మలతో పోస్ట్ కార్డు పై గీసి అందరి మనసులను ఆకట్టుకున్నారని, దాదాపు వేయి కి పైగా కార్డులు గీసి వాళ్ళ సృజనాత్మకతను చాటుకున్నారు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రాలు సైతం అద్భుతంగా చిత్రించారుని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాలపర్తి శ్రీనివాసరావు, సోమశేఖర్, కృష్ణజ, శివకుమారి, స్వప్న, వెంకటేశ్వర్లు, రమేష్,హబీబ్ బాషా, సునీల్, శ్రావణి,బాలమ్మ, శివ పార్వతి, రజియా, కాత్యాయని తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# రిటైర్డ్ హెడ్ పోస్ట్ మాస్టర్ కు ఘననివాళి



**చీరాల డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్**
ఉత్తమ హెడ్ పోస్ట్ మాస్టర్ గా పలువురి మన్ననలను అందుకుని మంగళవారం మృతి చెందిన గోదావరి శామ్యూల్ (88)కి పలువురు పోస్టల్ అధికారులు, సిబ్బంది ఇంకా టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ముదిమి వయసులోనూ ఎంతో హుషారుగా ఉండే ఈ రిటైర్డ్ పోస్ట్మాస్టర్ ఒక్కసారిగా హై బిపీకి లోనై బ్రెయిన్ లోని నరాలు చిట్లడంతో మరణించినట్లుగా డాక్టర్లు ధ్రువీకరించారు.మృతునికి నలుగురు సంతానం అందులో ఇరువురు మరణించగా మిగిలిన వారిలో ఒకరు విజయ్ కుమార్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా విధులు నిర్వహిస్తుండగా, మరొకరు సురేష్ కుమార్ ట్రావెల్స్ వ్యాపారంగంలో దిగ్గజంగా ఉన్నారు.నివాళులర్పించిన వారిలో ఎరుకుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎన్ మోహన్ కుమార్ ధర్మ, రాష్ట్రస్థాయి ఎస్టీ విభాగం కార్యదర్శి ప్రముఖ తెలుగుదేశం నేత మల్లి రామకృష్ణ,జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పోలుదాసు బాబు జాజానంద్, ప్రముఖ అనస్తీషియన్ డాక్టర్ గుత్తి నాగేశ్వరరావు,పొట్టి శ్రీరాములు టాక్సీ స్టాండ్ అసోసియేషన్ నాయకులు, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ఫుల్లీ లోడెడ్

**హైదరాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

నేటి కాలంలో రాజకీయ పార్టీలకు బలమైన సోషల్ మీడియా ఉండాల్సిందే. నిజమో లేదా అబద్ధమో గట్టిగా చెప్పగలగాలి. ప్రస్తుతం ప్రపంచం మొత్తం సోషల్ మీడియా చుట్టూ తిరుగుతోంది కాబట్టి.. రాజకీయ పార్టీలకు బలమైన సోషల్ మీడియా అనేది ఒక కనీస అనివార్యతగా మారిపోయింది. అధికారంలో ఉన్న పార్టీ సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాల్సి ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ సోషల్ మీడియాను మరింత పద్ధతిగా ఉపయోగించుకోవాల్సి ఉంటుంది.. ఏతా వాతా సోషల్ మీడియా అనేది ప్రస్తుత కాలంలో రాజకీయ పార్టీలకు కనీస అవసరం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉంది. దశాబ్ద కాలం రాష్ట్రంలో అధికారానికి దూరమైన తర్వాత కాంగ్రెస్ పార్టీ 2023లో గద్దెనెక్కింది.. ఇలాంటి క్రమంలో ప్రభుత్వ పథకాలను.. ప్రభుత్వం చేస్తున్న పనులను.. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అక్రమాలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బలంగా చెప్పగలగాలి. అవసరమైతే విస్తృతమైన నెట్వర్క్ ఏర్పాటు చేసుకొని ప్రజల్లో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలి.. కానీ ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మర్చిపోయినట్టు కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాదిరిగానే ఇప్పుడు కూడా సోషల్ మీడియా ను అంతంతమాత్రంగానే ఉపయోగిస్తుంది.ఇటీవల కెసిఆర్ బయటికి వచ్చారు. రేవంత్ ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అనుకూల సోషల్ మీడియా మొన్నటి నుంచి అన్ని విభాగాలలో అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు మొదలుపెట్టింది. అంతేకాదు కేసీఆర్ మాత్రమే తెలంగాణకు రక్షకుడు అన్నట్టుగా ప్రచారం ప్రారంభించింది.. కెసిఆర్ చెప్పిన ప్రతి మాటను నిజమని నమ్మించే ప్రయత్నం చేసింది. ఈ విషయంలో గులాబీ పార్టీ సోషల్ మీడియా విజయవంతమైనది కూడా. వాస్తవానికి ఇలాంటి సమయంలో గులాబీ పార్టీ సోషల్ మీడియాకు బలమైన కౌంటర్ ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ కు కర్త ఎవరు? కర్మ ఎవరు? క్రియ ఎవరు? అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు. పైగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ సోషల్ మీడియా విభాగానికి కీలక స్థాయిలో పనిచేసిన వారంతా సరైన గుర్తింపు లేకపోవడంతో బయటకు వెళ్లిపోయారు. ఇప్పుడు ఎవరో కొందరిని రిక్రూట్ చేసుకున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా ఆశించిన స్థాయిలో బలాన్ని ఇవ్వలేకపోతోంది.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ ఎంత బలహీనంగా ఉందో ఏబీఎన్ లో పనిచేసే కీలక న్యూస్ ప్రజెంట్ వెంకటకృష్ణ చేసిన వ్యాఖ్యలే బలమైన నిదర్శనం. సోమవారం నాటి ఏబీఎన్ ప్రైమ్ టైం బులిటెన్ లో వెంకటకృష్ణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గులాబీ పార్టీ సోషల్ మీడియా విపరీతంగా ప్రచారం చేస్తుంటే.. కనీసం కౌంటర్ కాదు కదా.. ఏమీ ఇవ్వకుండా ముసుగు తన్ని పడుకున్నారని వెంకటకృష్ణ ఆరోపించారు. దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎలా మార్పు చెందాలి? ఎలా బలోపేతం అవ్వాలి? అనే విషయాల మీద ఆ పార్టీ పెద్దలు దృష్టి పెడితే మంచిది. లేకపోతే అంతే సంగతులు. ప్రతిపక్ష పార్టీ సోషల్ మీడియా ముందు అధికార పార్టీ సోషల్ మీడియా సైలెంట్ అయిపోతే అంతకుమించిన దరిద్రం మరొకటి ఉండదు.

# మెట్రో టేకోవర్ ప్లాన్ సిద్ధం!



**హైద్రాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

హైదరాబాద్ వాసుల జీవననాడి, ప్రతి రోజూ లక్షల మందిని గమ్య స్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో రైలు చరిత్రలో ఒక భారీ మార్పు చోటు చేసుకోబోతోంది. ఇప్పటి వరకు పబ్లిక్ ప్రైవేటు పార్టనర్షిప్ పద్ధిలో ఎల్ అండ్ టీ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి స్థాయిలో తన ఆధీనంలోకి తీసుకోవాలని సంచలన నిర్ణయం తీసుకుంది. కేవలం నిర్ణయం తీసుకోవడమే కాకుండా, ఈ ప్రక్రియను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని గడువు విధించుకోవడం ఇప్పుడు నగరంలో హాట్టాపిక్గా మారింది. మెట్రో రైలు టేకోవర్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావిస్తున్న ప్రభుత్వం దాన్ని మార్చి 31 నాటికి పూర్తి చేయాలని చూస్తోంది. ఈ భారీ బదిలీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఇప్పటికే కార్యదర్శులు స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఇటీవల ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి, ప్రాజెక్టు బదిలీలో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై లోతుగా చర్చించింది. ప్రభుత్వం లక్ష్యం స్పష్టంగా ఉంది. ఏప్రిల్1 నాటికి మెట్రో రైలు కార్యకలాపాలు ప్రభుత్వ పర్యవేక్షణలోకి వచ్చేలా సర్వ సిద్ధం చేయడం. ఆర్థిక, న్యాయ చిక్కులు లేకుండా ఐడీబీఐ కసరత్తు: వేల కోట్ల రూపాయల ప్రాజెక్టును ఒక ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వం తీసుకోవడం అనేది సామాన్యమైన విషయం కాదు. ఇందులో అనేక ఆర్థిక, న్యాయపరమైన మెలికలు ఉంటాయి. వీటికి పరిష్కరించడానికి ప్రభుత్వం ఐడీబీఐ సంస్థను ఫైనాన్స్, లీగల్ అడ్వైజర్గా నియమించింది. సమాచారం ప్రకారం ఐడీబీఐ సంస్థ ఇప్పటికే సమగ్రమైన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. ఎల్ అండ్ టీ సంస్థకు ప్రభుత్వం ఎంత మొత్తం చెల్లించాలి, బకాయిల పరిస్థితి ఏంటీ, ఒప్పంద పత్రాల్లోని నిబంధనలు ఎలా ఉన్నాయి అనే అంశాలై ఈ నివేదికలో స్పష్టత ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ రిపోర్టు ఆధారంగానే హెచ్ఎంఆర్ఎల్, ఎల్ అండ్ టీ ప్రతినిధులు అంతిమ ఒప్పందాలపై సంతకాలు చేయనున్నారు. టెక్నికల్ కన్సల్టెంట్ నియామకం: ఇంజనీరింగ్అద్భుతంపై ఆడిట్ మెట్రో అనేది కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే కాదు, అది ఒక సంక్లిష్టమైన సాంకేతిక వ్యవస్థ. నిర్మాణం నుంచి ఆపరేషన్స్ వరకు ప్రతి అడుగులోనూ సాంకేతికత కీలకం అందుకే మెట్రో ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, ప్రస్తుత నిర్వహణ తీరు, రైళ్ల ఆపరేషన్స్ వంటి కీలక అంశాలను అంచనా వేయడానికి ప్రభుత్వం క టెక్నికల్ కన్సల్టెంట్ను నియమించలని నిర్ణయించింది. ఈ నియామక ప్రక్రియ మరో వారం రోజుల్లో పూర్తికానుంది. ఈ కన్సల్టెంట్ ఇచ్చే సాంకేతిక నివేదిక, ఐడీబీఐ ఇచ్చిన ఆర్థిక నివేదికతో కలిపి మెట్రో టేకోవర్ ప్రక్రియకు ఒక పూర్తి స్థాయి రోడ్మ్యాప్ను సిద్ధం చేస్తుంది. ప్రజలకు కలిగే ప్రయోజనం ఏంటీ? ప్రభుత్వ నిర్ణయం వెనుక లోతైన వ్యూహం కనిపిస్తోంది. మెట్రో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి వస్తే టికెట్ ధరల నియంత్రణ, మెట్రో రెండో దశ విస్తరణ పనుల్లో వేగం, ఇతర ప్రజా రవాణా వ్యవస్థలతో మెట్రోను అనుసంధానించడం సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**సెకండ్ ఫేజ్ పై పెండింగ్**

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్లో నిర్మించిన హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలంటే సుమారు రూ.15,000 కోట్ల నుంచి రూ.18,000 కోట్ల వరకు నిధులు అవసరమని అంచనా. ప్రాజెక్టు అప్పులు, ఎల్ అండ్ టీ పెట్టుబడి, ఇతర నిర్వహణ ఖర్చులను లెక్కగడితే ఈ మొత్తం భారీగా ఉంటుంది.ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్పై ఒత్తిడి ఉన్న సమయంలో , కేంద్ర ప్రభుత్వ సహాయం కోరాలా లేక విదేశీ రుణ సంస్థల ద్వారా నిధులు సమీకరించాలా అనే అంశంపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ చేతుల్లోకి వస్తే, రెండో దశ విస్తరణ పనులు మరింత వేగవంతం అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. విమానాశ్రయ మార్గం, పాతబస్తీ మెట్రో వంటి కీలక మార్గాల్లో నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వానికి సులభతరం అవుతుంది. ప్రైవేట్ భాగస్వామి నిబంధనల అడ్డంకులు లేకుండా, ప్రభుత్వం సొంతంగా నిధులు కేటాయించి నగరం నలుమూలలా మెట్రోను విస్తరించే అవకాశం ఉంటుంది.హైదరాబాద్ మెట్రో స్వాధీనం అనేది కేవలం ఒక వ్యాపార లావాదేవీ మాత్రమే కాదు, ఇది నగర ప్రజా రవాణా ముఖచిత్రాన్ని మార్చే అతిపెద్ద నిర్ణయం. ఎల్ అండ్ టీ నుంచి వాటాల బదిలీకి సంబంధించి ప్రస్తుతం చర్చలు తుది దశలో ఉన్నాయి. ప్రభుత్వం క్లారిటీ ఇస్తే, రాబోయే కొద్ది నెలల్లోనే హైదరాబాద్ మెట్రో పూర్తి స్థాయిలో ప్రభుత్వ సంస్థగా రూపాంతరం చెందనుంది. ఆ తర్వాతే మెట్రో విస్తరణ గురించి అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది

# నాగోబా జాతర షురూ...

అదిలాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా మహా పూజలకు మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. పుష్యమాస అమావాస్యను పురస్కరించుకొని 2026 జనవరి 18న కేస్లాపూర్ నాగోబా జాతర నిర్వహించనున్న సందర్భంగా సోమవారం రాత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మెస్రం వంశీయులు ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామానికి చేరుకొని నాగోబా మురాడి దేవస్థానంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెస్రం వంశీయుల పటేల్ కేస్లాపూర్ నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సాంప్రదాయం ప్రకారం నెలవంకను దర్శించుకునీ, నాగోబాకు పూజలు నిర్వహించారు.ఆదివాసీలకు పవిత్ర మాసం ఈ పుష్యమాసం.. కాళ్లకు చెప్పులు ధరించకుండ, మద్యం, మాంసాలకు దూరంగా ఉంటూ నెలరోజుల పాటు అత్యంత పవిత్రంగా పుష్యమాసంలో అడవి బిడ్డలు తమ ఆరాధ్య దైవాలను కోలుస్తుంటారు. ఒక్కో గోత్రానికి ఒక్కో రకమైన ఆచారాలు సాంప్రదాయాలు వారి దైవాలు ఉంటాయి. అయితే ఈ మెస్రం వంశీయులకు నాగోబా కుల దైవం. మెస్రం వంశీయులలోనూ భుయ్ గొట్టే మెస్రం వంశీయులు పడియోర్ అని పిలుస్తుంటారు. ఆదివాసీలు తమ ఆచార సాంప్రదాయాల ప్రకారం సూర్య చంద్రులను దైవాలుగా కోలుస్తారు. అందులో ఒక భాగమే నేలవంక దర్శనం. మాసాలను గుర్తించే దిశగా ఈ నెలవంక సూచిస్తుంది. పుష్యమాసం ప్రారంభంతో నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో తమ దైవాలను కోలుస్తుంటారు.మెస్రం వంశీయులు ప్రతియేటా నాగోబాను పుష్యమాసంలో భక్తి శ్రద్ధలతో కొలుస్తూ దర్శించుకుంటారు. వచ్చే 2026 జనవరి18న నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి మహాపూజ చేయనున్నారు. మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం కానుంది. అయితే నాగోబాకు అభిషేకం కోసం కావలసిన పవిత్ర గంగాజలం సేకరణ, నాగోబా మహాపూజ, జాతర గురించి 7 గ్రామాల్లో, 7 రోజుల పాటు ప్రచారం నిర్వహించే (ఛకడ) ఎడ్లబండి నాగోబా ప్రచార రథయాత్రను నేడు మంగళవారం ప్రారంభించనున్నారు. నేడు మరోసారి అందరూ మెస్రం వంశీయులు సమావేశమై ఈ నాగోబా ప్రచార రథయాత్ర గురించి రూట్ మ్యాప్ ను తయారు చేసి నాగోబాకు పూజలు చేసి ఛకడ వాహనం ఎడ్లబండిపై నాగోబా ప్రచార రథయాత్ర ప్రయాణం చేయనున్నారు.

**7 రోజులపాటు 7 గ్రామాలలో జాతర**

7 రోజుల పాటు ఆయా గ్రామాల గుండా ఈ రథయాత్ర కొనసాగుతుంది. ఏడు గ్రామాలలో ఏడు రోజులపాటు నాగోబా జాతర ప్రారంభం గురించి మహాపూజకు కావాల్సిన కుండలు ఇతర వాటి సేకరణ గురించి కార్యాచరణ మొదలుపెడతారు. అనంతరం ఏడు రోజుల తర్వాత తిరిగి కేస్లాపూర్ కు చేరుకొని, నాగోబా అభిషేకం మహాపూజ కోసం కావలసిన పవిత్ర గంగాజలం కోసం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గోదావరినదిలో గల హస్తలమడుగు వద్దకు పాదయాత్రగా బయలుదేరనున్నారు

# ఆధ్యాత్మికత ఆత్మ-పరమాత్మల అనుసంధాత"

## డాక్టర్ కె.వి. రమణాచారి

హైదరాబాద్ డిసెంబర్ 24 లక్ష్యం న్యూస్

మానవ జీవితం ఆధ్యాత్మికతో ముడిపడి ఉన్న మహోన్నత స్థితి అని, దానికి పలు రచనలు, శ్లోకాలు ధన్యతను చేకూర్చుతాయని డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు.శ్రీ మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయితలు డా? వేదాన్తం ఆంజనేయ కుమారస్వామి, బండారుపల్లి రామచంద్రరావులు శ్రీ వెంకటేశ స్తోత్రములకు తెలుగు భావార్థముల సంకలన గ్రంథాన్ని, ప్రముఖ కవి రఘుశ్రీ రచించిన "రఘుశ్రీ హైకూలు" పుస్తకాన్ని తెలంగాణ ప్రభుత్వ పూర్వసలహాదారులు డా. కె.వి.రమణ చారి ఆవిష్కరించి, ప్రసంగించారు. మాసబ్యాంక్లో ని డా.రమణాచారి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు కడియాల ప్రభాకరరావు అధ్యక్షత వహించారు.డాక్టర్ కె.వి. రమణాచారి ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి పద్దెనిమిది శ్లోకాలను ఎంచుకుని తెలుగు భావార్థ రచన గావించిన కుమారస్వామి, సంకలనకర్త బండారుపల్లి రామచంద్రరావుల కృషి ప్రశంసనీయమని ద్వైతాద్వైతములు, కర్మ యోగములు, భక్తియోగ జ్ఞానయోగ, రాజయోగ, బుద్ధి యోగముల విశ్లేషణ విశేషముగా ఉన్నావని, ఇటువంటి రచనలు మనస్సును ఉద్దీపింపజేసి అలౌకిక తత్వాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని కలుగ జేస్తాయని అన్నారు. ఇది నేటి యువతకు అవసరమైన గ్రంథమని అన్నారు. రఘుశ్రీ హైకూలులో సామాజిక స్పృహ, హాస్యం, వ్యంగ్యం, ఇమిడి ఉన్నాయని కొనియాడారు.అనంతరం గ్రంథకర్తలను ఘనంగా సత్కరించారు.ఇంకా సభలో పద్యకవి కళ్యాణశ్రీ మరియు గ్రంథకర్తలు ప్రసంగించారు.ఈ సందర్భంగా డా. రమణాచారి దంపతులను గ్రంథకర్తలు, మానస సంస్థ పక్షాన ప్రత్యేకించి సత్కరించారు.ఇదే సభలో డా. కె. సాంబమూర్తి, డా.నర్మదారెడ్డి, టి.వి. స్వామి, చీకోలు సుందరయ్య, పరిమి సత్యమూర్తి, డా. పరిమి సీతాలక్ష్మి, శ్రీమతి అపర్ణ, శ్రీమతి విజయభారతి తదితరులు ఆత్మీయ సత్కారాలు అందుకున్నారు.భా కార్యక్రమానికి ముందు జరిగిన కవి సమ్మేళనానికి విజయభారతి అధ్యక్షత వహించారు.

# ముస్తాబయిన చర్చులు

సికింద్రాబాద్ లక్ష్యం న్యూస్

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని చర్చిలన్నీటిని నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. గంటల వ్యవధిలో వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో క్రైస్తవ సోదరులు షాపింగ్ లతో బిజీ బిజీగా మారిపోయారు. ముఖ్యంగా ఈ రోజు కోసం వారు ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తారని చెప్పడంలో ఎటువంతో అతిశకయోక్తి లేదు. క్రిస్మస్ పండుగకు ఒక రోజు ముందుగా అనగా నేటి రాత్రి 11గంటలకే తమ తమ చర్చిలు వద్దకు చేరుకొని ప్రార్థనలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తెలుతారు. ఒకరికొకరు కరచాలనం, ఆలింగనాలూ చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొని అర్ధరాత్రి 12 గంటల తరువాత తమతమ నివాసాల వద్దకు వెళ్లి ఇళ్లముందు రంగురంగుల హరివిల్లులతో అందంగా తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా క్రైస్తవులంతా దాదాపు 10 రోజుల ముందునుండే ఇళ్ల వద్ద స్టార్ (విద్యుత్ దీపాల నక్షత్రాన్ని) ఏర్పాటు చేసుకొని ప్రతి రోజు రాత్రుళ్లు తమతమ చర్చిల సభ్యుల ఇళ్ళవద్దకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. డిసెంబర్ 31వరకు కొనసాగిస్తారు. సర్వమానవ సౌభ్రాతృత్వం, శాంతిని కాంక్షిస్తూ దేవదేవుడ్ని ప్రార్థిస్తామని క్రైస్తవ ప్రతినిధులు, పాస్టర్లు తెలిపారు.

# ప్రేమ,శాంతి,దయ, కరుణలను పంచుకోవడమే క్రిస్మస్ సందేశం

-మంథని డివిజన్ లో నేటి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన పలు చర్చిలు
-నేడు కరుణామయుడు యేసుక్రీస్తు జన్మించినదినం

మంథని

ప్రేమ,శాంతి,దయ, కరుణలను పంచుకోవడమే క్రిస్మస్ సందేశం కాగా,సకల జనులూ సంయమనంతో కలిసిమెలిసి ఉండాలన్న క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయం అయ్యాయి. యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగను అంగరంగ వైభవంగా క్రైస్తవ సోదరులు జరుపుకుంటారు. క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసుక్రీస్తు జన్మించి దాదాపు రెండువేల ఇరవై ఐదు సంవత్సరాలు దాటిన ఆయన కరుణామయునిగా, దయామయునిగా ఆయన క్రైస్తవుల ఆరాదనలు అందుకుంటున్నారు. డిసెంబర్ మొదటివారం నుంచి క్రైస్తవుల గృహాలలో, చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంటుంది. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకునే యేసుక్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు మంథని డివిజన్ పరిధిలోని క్రైస్తవులు సిద్ధమయ్యారు. డివిజన్ కేంద్రంలోని సీయోను చర్చి, ఆర్.సీ.ఎం, బేతేలు ప్రార్థన మందిరం, గ్లోరియస్ ప్రార్థన మందిరం చర్చిలతో పాటు ఆయా గ్రామల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవుల ఇళ్లపై, చర్చిలపై క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టు కుంటున్నాయి. క్రైస్తవుల్లో ప్రతి ఇంటి పైన నక్షత్రం గుర్తును పోలిన స్టార్లను క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకున్నారు. డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో 24న అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. డిసెంబర్ 25న చర్చిలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పండుగను సంబరంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు 25 క్రిస్మస్ పండుగతో ప్రారంభమై 30, 31న ఉపవాస కూడికలు నిర్వహించి జనవరి 1న నూతన సంవత్సర వేడుకలతో ముగుస్తాయి.

# కాళేశ్వరం పై ఆశలు

**హైద్రాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు నీళ్ల చుట్టూ తిరుగుతున్నాయి. గత ఆదివారం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్య మంత్రి చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చ కు దారి తీస్తూనే ఉన్నాయి. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మర్చిపోక ముందే.. ఆయన కుమారుడు రంగంలోకి వచ్చారు. ఈసారి ఏకంగా ఆయన కాళేశ్వరం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం సిరిసిల్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆయన పరిపాలన మాఫియా మాదిరిగా ఉందని మండిపడ్డారు.. కెసిఆర్ పరిపాలన కాలంలో చేసిన మంచి పనులకు అనేక రకాలుగా రేవంత్ ప్రభుత్వం వక్ర భాష్యం చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇందుకోసం రేవంత్ ప్రభుత్వం చేయని పని లేదంటూ మండిపడ్డారు.2023 ఎన్నికల సమయంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఆ పథకం పై బాంబులు వేయడం వల్లే దెబ్బ తిన్నదని అనుమానించారు.. ఆ ప్రాంతంలో ఇసుక మాఫియా చెలరేగిపోతుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ డ్యాం ల మీద బాంబులు వేశారని మండిపడ్డారు. మానవ నిర్మిత అద్భుతమైన కట్టడాల మీద మానవ విధ్వంసం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రాజేంద్ర సింగ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలిస్తున్న తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. "ఇసుకను తరలించడానికి ప్రాజెక్టులకు రంధ్రాలు చేస్తున్నారు. అందులో బాంబులు పెట్టి పేల్చుతున్నారు. ఇసుకను దోచుకోవడానికి ప్రాజెక్టులు అడ్డుగా ఉన్నాయని భావించి.. కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన చెక్ డ్యాములను పడగొడుతున్నారు. భూగర్భ జలాల పెంపుదల కోసం మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చెక్ డ్యాములను నిర్మించాం. ఇసుక కోసం వాటిని కూల్చివేసి.. పొలాలను ఎడారులుగా మారుస్తున్నారు. ఈ పరిణామాలు తెలంగాణ రాష్ట్రానికి ఎంత మాత్రం మంచిది కాదు. వీటిని చూస్తూ ఊరుకోమని" కేటీఆర్ వ్యాఖ్యానించారు.కేటీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నాయకులు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్పారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందని ప్రశ్నించారు.. బాంబులతో పెట్టి కూల్చేస్తే కూలిపోయే స్థాయిలో కాళేశ్వరం ఉందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పడ్డది చిన్న పర్రే అని.. రిపేర్ చేస్తే సరిపోతుంది అని కేటీఆర్ గతంలో అన్నారని.. ఇప్పుడేమో బాంబులు పెట్టి కూల్చేశారని ఆరోపిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఏదైనా ఒక మాట మీద కేటీఆర్ నిలబడాలని సూచించారు.

# ఆదిత్య కళాశాల లో ఘనంగా జాతీయ దంత వైద్యుల దినోత్సవం

**ఒక మంచి చిరునవ్వు ఆత్మవిశ్వాసానికి చిహ్నం..డా అడ్డాల**

కాకినాడ లక్ష్యం న్యూస్

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా కాకినాడకు చెందిన డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ని కళాశాల కో ఆర్డినేటర్ డా బి ఇ వి ఎల్ ఎన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ "డా అడ్డాల సత్యనారాయణ కేవలం దంత వైద్యునిగానే కాకుండా, సామాజిక కార్యకర్తగా అనేక సేవలు అందిస్తూ గుర్తింపు పొందారని,మన రాష్ట్ర ప్రభుత్వం చే ఉత్తమ దంత వైద్యుని పురస్కారం రెండు పర్యాయాలు అందుకున్నారని , ?డాక్టర్ అడ్డాల లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వంటి సంస్థల ద్వారా 3000కి పైగా ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించారని , 27 ఏళ్లకు పైగా దంత వైద్య రంగంలో అనుభవం ఉన్న ఆయన, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంలో ముందుంటారని ,? వైద్య వృత్తితో పాటు పర్యావరణ పరిరక్షణ,పొగాకు రహిత సమాజం పట్ల ఆయన చూపిన చొరవ, కేన్సర్ నివారణ అవగాహన శిబిరాలు ,రక్తదాన అవగాహన మరియు విద్యార్థులకు దిశానిర్దేశం చేసే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, మన భారతదేశంలో దంతవైద్యుల దినోత్సవాన్ని డిసెంబర్ 24న జరుపుకుంటారని ,ప్రతి ఒక్కరి ముఖంలో అందమైన చిరునవ్వును నింపే దంతవైద్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు.డా అడ్డాల మాట్లాడుతూ ?మన ఆరోగ్యంలో కీలక పాత్ర పోషించే ?నోటి ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ,?దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా చెకప్ చేయించుకోవాలని గుర్తు చేయడం, ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. "మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచడం అంటే మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే అని, "రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం పళ్లపై పాచి చేరకుండా ఉంటుందని ,ఫ్లాసింగ్ పళ్ల మధ్య ఇరుక్కున్న ఆహారాన్ని తొలగిస్తుందని, చక్కెర పదార్థాలు తగ్గించడం వలన పిప్పి పళ్లు రాకుండా ఉంటుందని, క్రమం తప్పకుండా చెకప్ వలన దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ఉపాధ్యాయులు, తేజేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగిన ప్రియురాలు

జగ్గయ్యపేట లక్ష్యం న్యూస్

కాకాని నగర్ లో యువతి ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగింది. సేకరించిన వివరాల మేర కైకలూరుకు చెందిన వరలక్ష్మి (29)జగ్గయ్యపేట కు చెందిన బాలు సత్య దేవ్ అనే యువకుడు దాదాపు 13 సంవత్సరాల పాటు కలిసి చదువుకోవడం జరిగిందని. ఆరేళ్లుగా ఇద్దరు కలిసి ప్రేమించుకున్నామని యువతి తెలియజేసింది. గత కొంతకాలంగా యువకుడు మొహం చాటేసాడు అని. యువకుడి కుటుంబ సభ్యులు కూడా గతంలో కేసులు పెట్టినప్పుడు నువ్వే మా కోడలు అని అన్నారని. ఇప్పుడు మాట మార్చి తన ప్రియుడిని కనపడకుండా చేసి తనను వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని యువతి కోరుతుంది.

# జనవరి 8న ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల చలో విజయవాడ
# విద్యుత్ ఉద్యోగుల సంఘం 20వ రాష్ట్ర మహాసభ


హైదరాబాద్ జనవరి 24 లక్ష్యం న్యూస్

);ఆంధ్ర ప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం 20వ రాష్ట్ర మహాసభ సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీకే వీరభద్రయ్య ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ లు తెలిపారు ఈ మేరకు విద్యానగర్ లోని బీసీ భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం వీరభద్రయ్య మాట్లాడుతూ జనవరి 8వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తో పాటు విశిష్ట అతిథులుగా విద్యుత్ శాఖ చీఫ్ సెక్రటరీ కె విజయ ఆనంద్, ఏపీ జెన్కో ఎండి ఎస్ నాగలక్ష్మి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి సూర్య సాయి ప్రవీణ్, ఏపీ డి సి ఎల్ ఎండి పృథ్వీతేజ్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎండి శివశంకర్ లోతేటి, ఏపీ సి పి డి సి ఎల్ ఎం డి పి పుల్లారెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏపీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం శ్రీధర్, డిప్యూటీ సెక్రటరీ జి చిన్న బాబు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, రాందేవ్,నికిల్,రాజేందర్,రామకోటి తదితరులు పాల్గొన్నారు

# సర్‌తో అంతా సరౌతుందా...

**హైదరాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. మరోవైపు మేధావి వర్గం సైతం అభ్యంతరాలు చెబుతోంది. ఈ సవరణలో భాగంగా చాలా రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారు. దీంతో ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఎన్నికల సంఘం తాజాగా తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాల ప్రకారం తమిళనాడులోని 97.37 లక్షల ఓట్లను తొలగించినట్లు ఈసీ అధికారికంగా ప్రకటించింది. గుజరాత్ లోను 73 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించారు. తొలుత బీహార్లో ఈ ప్రక్రియ చేపట్టి ఎన్నికలు నిర్వహించారు. అక్కడ ఎన్డీఏ ఘనవిజయం సాధించడంతో ప్రత్యేక సమగ్ర సవరణ అనేది రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నది అనే వాదన బలపడింది. ప్రజాస్వామ్యం పారదర్శకంగా ఉండాలన్న ఆలోచనతోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. బీహార్లో ప్రత్యేక ఏజెన్సీ ద్వారా అధ్యయనం చేసిన తరువాత మాత్రమే ఈ ప్రక్రియ చేపట్టినట్లు చెప్పుకోస్తోంది ఈసీ. వాస్తవానికి ప్రతి రాష్ట్రంలోనూ మరణించిన వారి పేరుతో ఓట్లు ఉంటున్నాయి. వలస వెళ్లిన వారి పేరుతో ఓట్లు ఉంటున్నాయి. ఒక్కొక్కరికి రెండు చోట్ల కూడా ఓట్లు ఉంటున్నాయి. ఈ విషయంలో ప్రత్యేక సమగ్ర సవరణ మంచిదే. కానీ ప్రజలతో పాటు మేధావుల సందేహాలను నివృత్తి చేయడంలో మాత్రం ఎలక్షన్ కమిషన్ అనుకున్న




స్థాయిలో శ్రద్ధ చూపడం లేదు. అందుకే రాజకీయ పార్టీల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల సంఘం మాత్రం ఈ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరుగుతోందని స్పష్టం చేస్తోంది. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల అనంతరం అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పిస్తున్నామని.. అర్హులైన వాటర్లు తమ పేరును తొలగించబడితే సంబంధిత బూత్ లెవెల్ అధికారులను కానీ.. ఈసీ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచిస్తుంది. తుది జాబితా విడుదలకు ముందు అన్ని అభ్యంతరాలను పరిశీలిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే బీహార్లో తమ ఓట్లు గల్లంతయ్యాయని.. చాలామంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తమ ఓట్లను దూరం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ అభ్యంతరాలు ఉంటే చెప్పాలని చెబుతోంది. తమ ఓటు ఉందో లేదో తెలుసుకోవాలని సూచిస్తుంది. అయితే ఇప్పటివరకు తమ సొంత ప్రాంతంలో ఓటు వేసేవారు.. తాము నిజంగా ఓటర్లమని ధ్రువీకరించుకోవాల్సి వస్తోంది. దీనిపైనే ఎక్కువగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. చనిపోయారని చెప్పి చాలా మంది ఓట్లను తొలగించారు. అటువంటి వారు న్యాయస్థానాలను ఆశ్రయించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఈ సమగ్ర సవరణ అనేది మంచి కార్యక్రమమే. కానీ సరైన అధ్యయనం చేయకుండా చేస్తే మాత్రం ఇబ్బందికరమే. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ఓటు అనేది ఆయుధం. అటువంటి ఓట్లను సవరించే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. బీహార్లో అధ్యయనం చేసిన తరువాత మాత్రమే మిగతా రాష్ట్రాల్లో చేస్తున్నామని ఎలక్షన్ కమిషన్ చెబుతోంది. కానీ ఈ అధ్యయనం ఎవరు చేశారు? ఏ సంస్థ చేసింది? ఏమని నివేదిక ఇచ్చింది? అనే విషయాలను మాత్రం ఎలక్షన్ కమిషన్ బయట పెట్టడం లేదు. అందుకే ఇప్పుడు అందరిలోనూ అదే అనుమానం. దేశవ్యాప్తంగా సమాజం పట్ల అవగాహన ఉన్న పౌరులతో పాటు తటస్థులు, మేధావులు ఇదే విషయంపై ప్రశ్నిస్తున్నారు. కానీ ఎన్నికల కమిషన్ నుంచి ఆశించిన స్థాయిలో జవాబు రావడం లేదు. ఇప్పటికే ఎన్ డి ఏ పై ఒక అపవాదు ఉంది. ఈవీఎంల టెంపరింగ్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. దానిపై ఒక వైపు గలాటా నడుస్తుంటే.. కొత్తగా సమగ్ర సవరణ విషయంలో ఎన్నికల కమిషన్ ఎంత జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. రాజ్యాంగబద్ధమైన ఓ స్వతంత్ర సంస్థగా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎన్నికల కమిషన్ పై ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు మేధావులు. ఆపై పౌర సమాజం. ఇక తేల్చుకోవాల్సింది ఎన్నికల కమిషన్ మాత్రమే.

# బాలినేనికి కలిసి రాని కాలం

**ఒంగోలు, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**



బాలినేని శ్రీనివాస్ రెడ్డి. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా.. సీనియర్ పొలిటీషియన్‌గా పేరున్న బాలినేని ఒంగోలులో మంచి పట్టున్న నేత. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు.. ఆ పార్టీలో అసంతృప్తిగానే కొనసాగారు బాలినేని. గత ఎన్నికల తర్వాత..జనసేన గూటికి చేరారు. వైసీపీలో మంత్రిగా పనిచేసినా..తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని..రెండున్నరేళ్లు మాత్రమే మంత్రి ఇచ్చారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ చాలాసార్లు అలకపాన్పు ఎక్కారు. ఎన్నికలకు ముందే జనసేనలో చేరాలని అనుకున్నా సమీకరణాలు సెట్ అవ్వకపోవడంతో వెయిట్ చేశారు. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ నేరుగా బాలినేనిని పార్టీలోకి తీసుకున్నారు. ఆయన కూడా ఉత్సాహంగా జనసేనలో చేరారు. బాలినేని జనసేనలో చేరి ఏడాది దాటినా ఇప్పటికీ పార్టీలో సెట్ అయిపోలేదట. పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు అటు వైసీపీ నేతలు అప్పుడప్పుడు ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇటు కూటమి పార్టీల లీడర్లు కూడా.. బాలినేని వైసీపీ కోవర్ట్ అంటూ టార్గెట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒంగోలు జిల్లాలో బాలినేనికి పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదట. అక్కడున్న లోకల్ టీడీపీ లీడర్లు బాలినేనికి వ్యతిరేక గళం వినిపిస్తూనే ఉన్నారు. ఇక జనసేన మెల్లిగా బాలినేనిని ఓన్ చేసుకుంటున్నా అప్పుడప్పుడు కొన్ని సమస్యలు, ప్రోటోకాల్ ఇష్యూస్ వస్తున్నాయ్. ఇవన్నీ గమనించిన పవన్ కల్యాణ్ బాలినేనిపై సాఫ్ట్ కార్నర్ చూపిస్తున్నారట. బాలినేనికి రెండు వైపులా ఇబ్బందులు ఉన్నాయని పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. పైగా అన్నీ తట్టుకుని నిలబడుతున్నారంటూ బాలినేనిని అభినందించారు పవన్. దీంతో అధినేత మనసులో చోటు సంపాదించుకున్న బాలినేనికి త్వరలోనే ఏదో ఒక పదవి ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది. బాలినేనిని పార్టీలోకి తీసుకున్నప్పుడే ఆయనకు ఎమ్మెల్సీ పోస్ట్ ఇవ్వాలనుకున్నారట పవన్. ఆ టైమ్‌లో ఈక్వేషన్స్ కుదరలేదంటున్నారు. నాగబాబును మండలికి పంపడంతో జనసేనకు అవకాశం లేకుండా పోయిందట. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ స్థానాన్ని బాలినేనికి ఇవ్వాలని డిసైడ్ అయ్యారట. ఆ బెర్త్ విషయంలో కూడా చిక్కు వచ్చి పడింది. జయమంగళ వెంకటరమణ రాజీనామాను మండలి ఛైర్మన్ ఆమోదించకుండా చాలా కాలంగా పెండింగ్‌లో పెట్టారు. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలోకి వెళ్లింది. జయమంగళ రిసిగ్నేషన్ యాక్సెప్ట్ అయితే ఎమ్మెల్సీ స్థానం బాలినేనికి ఇవ్వడానికి రెడీగా ఉన్నారట పవన్. అయితే మండలి ఛైర్మన్ ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనని బాలినేని ఎదురుచూడక తప్పట్లేదు. దీంతో మొత్తానికి బాలినేనికి టైమ్ బాలేదన్న చర్చ జరుగుతోంది. అధికార పార్టీలో ఉన్నానన్న ఫీల్ లేకుండా పోయిందంటున్నారు. వైసీపీలో ఎలా అయితే ఇబ్బంది పడ్డారో జనసేనలో కూడా అంతకు మించి ఇబ్బందులు పడుతున్నారట బాలినేని. అయితే జనసేన అధినేత పవన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉండటం బాలినేనికి కలిసొచ్చే అంశమంటున్నారు. బాలినేనికి కోరుకున్న పదవి దక్కేదెప్పుడో చూడాలి మరి.

# తెలంగాణకు పెద్ద ఎత్తున పులులు

**అదిలాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

నీరు ఎత్తు నుంచి పల్లం ప్రాంతానికి ప్రవహిస్తుంది. అది సృష్టి నియమం కూడా. కేవలం నీరు మాత్రమే కాదు.. జంతువులకు కూడా ఇది వర్తిస్తుంది. కాకపోతే ఎత్తు, పల్లం నిబంధనలు ఇక్కడ వర్తించవు. కేవలం ఆహారం, గూడు, నీరు అనేవి మాత్రమే జంతువుల వలసకు వర్తిస్తాయి. జంతువులలో మిగతా వాటితో పోల్చి చూస్తే.. పులులు కాస్త విభిన్న తత్వాన్ని ప్రదర్శిస్తుంటాయి. ఆహారం, ఆవాసం, తోడు, సురక్షితం ఇలా అన్ని విషయాలలోనూ పకడ్బందీ లెక్కలతో ఉంటాయితెలంగాణకు సరిహద్దున మహారాష్ట్ర ఉంటుంది. మహారాష్ట్రలో దట్టమైన అడవులు ఉన్నాయి. అయినప్పటికీ అక్కడి పులుల కొన్ని ప్రస్తుతం తెలంగాణకు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాలలో సంచరిస్తున్నట్టు తెలుస్తోంది. సరిగ్గా కొద్ది రోజుల క్రితం టిప్పరేశ్వర్ అభయారణ్యం, తడోబా రిజర్వ్ నుంచి కొన్ని పులులు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అందులో కొన్ని పులులు దక్షిణ మార్గంలో ఉన్న ప్రాంతాలలోకి వెళ్లిపోయాయని తెలుస్తోంది. అయితే కొన్ని పులులు ఈ మార్గాల గుండా ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి అనుకూలమైన వాతావరణము లేదు. ఎందుకంటే ఈ ప్రాంతాలలో గతంలో దట్టమైన అడవులు ఉండేవి. అక్రమార్కులు ఈ అడవిని చదును చేయడం వల్ల పులులు ఆ మార్గాల గుండా వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మల్యాలపల్లి సమీపంలో పులి ఉన్నట్టు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో సిబ్బంది రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపడుతున్నారు.. " ఇక్కడ పెద్దగా అటవీ ప్రాంతం లేదు. కానీ కొన్ని కొండల వద్ద ఒక మేకల కాపరి పులి కాలి ముద్రలను చూసినట్టు మాకు చెప్పాడు. మేము పులిని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నామని" డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ కొమరయ్య పేర్కొన్నారు. ఈ పులి గతంలో రామగుండం సమీపంలోని సింగరేణి ప్రాంతాలలో కనిపించింది. పులి కనిపించినట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ జిల్లా పరిధిలోని 12 మండలాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కొమురయ్య సూచించారు. కామారెడ్డి జిల్లాలో గత వారం కల్పించిన ఒక పులి ఇప్పటికీ ఆ ప్రాంతంలో కనిపిస్తూనే ఉంది. అది అనేక పశువులను వెంబడించింది. కొన్ని పశువులను చంపి తినేసింది. పులి తిన్న తర్వాత మిగిలిన కళేబరాలను చూసి అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పులి నిరంతరం సంచరిస్తున్న నేపథ్యంలో పశువులను చంపి తినే అవకాశం ఉండవచ్చని అడవి శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు దోమ కుంట, బిబి పెంట, బిక్నూరు మండలాలలో పులి కదలికలు కనిపించాయి. కొత్తగా వచ్చిన పులుల వల్ల.. ఈ ప్రాంతంలో ఉన్న మిగతా పులులు కూడా బయటకు వస్తున్నాయి. మూడు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం లో ఒక పులి ఉన్నట్టు అటల్ శాఖ అధికారులకు సమాచారం అందింది. ఈ పులి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నుంచి మల్లేశ్వరం, వేమకల్, యంగంపల్లి ప్రాంతం నుంచి వచ్చి ఉండవచ్చని అధికారులు భావించారు. " ఈ పులి ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి కృష్ణ నదికి అవతలి వైపు నుంచి వచ్చింది. గత ఏడాది కూడా ఒక పులి నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి తిరిగి వచ్చింది" అని కొల్లాపూర్ అటవీశాఖ అధికారి ముజీబ్ గౌరీ వెల్లడించారు. " అప్పటినుంచి అది కనిపించలేదు. దాని ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నాం. మా రేంజ్ ఆఫీసర్ హుస్సేన్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర నాయకత్వంలో పులి సంచారం గురించి పరిశీలిస్తున్నాం. ఇక్కడ కెమెరా ట్రాప్ లు అందుబాటులో ఉంచాం. నదిని దాటి నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ లోకి తిరిగి వెళ్లే బదులు అది అమ్రాబాద్ టైగర్ రిజర్వుల్లోకి వెళ్లి ఉండవచ్చని" గౌరీ ప్రకటించారు. పులి సంచారం ఉన్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో సమీప ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. మహారాష్ట్ర ప్రాంతంలో ఆహారం సరిగా లభించకపోవడం, ఆడపులుల సంఖ్య తక్కువగా ఉండడంతో పులులు ఇటువైపు వస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

# ఆ రెండు పార్టీలు కమలంపై కయ్యానికి దిగుతాయా

**హైదరాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ , వైసీపీ అధినేత జగన్ ఇటీవల కొన్ని ప్రత్యేకమైన సిగ్నల్స్ పంపుతున్నారు. తాము బీజేపీకి వ్యతిరేకంగా భారీ యుద్ధం చేసేందుకు రెడీ అన్నట్లుగా వారు సంకేతాలు ఇస్తున్నారు. జగన్ ఎప్పుడూ లేని విధంగా ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలపై అవినీతి ఆరోపణలు చేస్తూండటం, కేసీఆర్ నేరుగా ప్రెస్‌మీట్‌లో మోడీ వచ్చాకే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతోందన్నట్లుగా మాట్లడుతూండటంతో ఏదో జరుగుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. వీరిద్దరూ ఇతర కూటముల్లోకి వెళ్లలేరు. కానీ కలసి రాజకీయాలు చేస్తే బలంగా ఉంటామని మాత్రం నమ్ముతున్నారు. దేశ రాజకీయాలంతా ఓ వైపు సాగుతూంటే.. బీఆర్ఎస్, వైసీపీ మాత్రం మరో వైపు సాగుతూంటాయి. వారు కాంగ్రెస్ కూటమిలోకి వెళ్లలేరు. బీజేపీ కూటమిలోకి వెళ్లలేరు. కాంగ్రెస్ కూటమిలోకి వెళ్తే ఎక్కడ టార్గెట్ అవుతామో.. ఎక్కడ కేసుల పాలవుతామోనన్న భయం ఉంటుంది. అదే సమయంలో వీర బీజేపీ కూటమిలోకి వెళ్లలేరు. ఇద్దరికీ ఓటు బ్యాంక్ సమస్య ఉంటుంది. జగన్ బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే ఆయన పార్టీ నిర్వీర్యం అయిపోతుంది. కేసీఆర్ ఇప్పుడు చాలా ఓటు బ్యాంక్ ఆ పార్టీకి కోల్పోయారు కాబట్టి.. పొత్తులు పెట్టుకోవడానికి రెడీనే .కానీ బీజేపీనే ఆసక్తి చూపించడం లేదు. పార్టీని విలీనం చేయడానికి కూడా సిద్ధపడ్డారని సీఎంరమేష్ చెప్పారు. సాధ్యం కాలేదు. అందుకే తాము ఓ కూటమిగా ఉండాలని కేసీఆర్, జగన్ అనుకుంటున్నారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా సజ్జల..జగన్మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా చక్రం తిప్పుతారని జోస్యం చెప్పారు. అందరి లక్ష్యం అదే. కేసీఆర్ కూడా అలాంటి లక్ష్యం కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ కలసి రావడం లేదు. గత ఎన్నికల్లో ఏపీ,తెలంగాణ, మహారాష్ట్ర ఇలా కొన్ని రాష్ట్రాలను టార్గెట్ చేసి రాజకీయాలు చేస్తే జీరో ఫలితం వచ్చింది. అటు జగన్ పరిస్థితి అంతే. అంతే వచ్చే ఎన్నికల్లో అయినా ఆ చక్రం తమ చేతికి వస్తుందని అనుకుంటున్నారు. వైసీప బలం తనకు అదనపు బలం అవుతుందని కేసీఆర్ అనుకుంటున్నారు. జగన్ అలా అనుకోకపోయినా.. ఇప్పటికైతే కేసీఆర్ తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. వచ్చే ఆరు నెలల్లో తమ రాజకీయ వ్యూహాన్ని మార్చుకుని బీజేపీపై వీరు యుద్ధం ప్రకటించబోతున్నారని తాజా పరిణామాలను బట్టి అర్థం అవుతోందని రాజకీయ వర్గాలంటున్నాయి. కానీ ఇప్పుడు మాట్లాడే మాటలన్నీ కేవలం బీజేపీకి తామున్నామని గుర్తు చేయడానికేనని కొంత మంది అంటున్నారు. ప్రస్తుతం బీజేపీ హైకమాండ్ వీరి ఉనికిని పెద్దగా గుర్తించడం లేదు. వీరు కనుక.., బీజేపీపై యుద్ధం ప్రకటిస్తే.. రాజకీయాల్లో కాస్త మార్పు వస్తుంది. కానీ వీరు ఆ ధైర్యం చేస్తారా..? ఆరంభ శూరత్వమా అన్నది త్వరలో తెలుస్తుంది.

# న్యూ ఇయర్ జోష్ లో తప్పులు చేస్తే...

**హైదరాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

కొత్త సంవత్సరానికి ఓ మంచి వాతావరణంలో స్వాగతం పలకండి, గలీజు పనుల జోలికి వెళ్లొద్దు, సెలబ్రేషన్స్‌ని ఇల్లీగల్‌గా చేసుకొని కేసుల బారిన పడొద్దు అని కూల్‌కూల్‌గా మెసేజ్ ఇస్తున్నారు ఖాకీలు. కాదూకూడదూ అని రెచ్చిపోతే, కథ కటకటాల్లోకే అని గట్టి వార్నింగూ వినిపిస్తోంది. మరో వారం రోజుల్లో న్యూఇయర్ జోష్ షురూ. అంబరాన్నంటే సంబరాలే కాదు, ఓవరాక్షన్లు, ఆవారా పనులూ కూడా అప్పుడే. వెర్రెక్కిన కుర్రకారుకు అడ్డూ అదుపూ ఉండదు. పోలీసులకు ఏడాదంతా ఒక ఎత్తయితే, కొత్త సంవత్సర సీజన్ ఒక్కటీ ఒక ఎత్తు. ఎందుకంటే, సెలబ్రేషన్స్ పేరుమీద అక్కడ జరిగే అరాచకాలకు అంతే ఉండదు. అందుకే, ఎక్సైజ్, డ్రగ్ కంట్రోల్, లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్.. అన్ని శాఖలూ ఒక్కటయ్యాయి. ఈగల్ టీములు కూడా ఎటెన్షన్‌లోకొచ్చేశాయి. ఉఊఓఅతోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్‌కి సిద్ధమైంది ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్. హైదరాబాద్‌లోని పబ్బులు, ఫామ్ హౌస్‌లపై డేగ కన్నేశారు ఖాకీలు. డ్రగ్స్ అమ్మేవాళ్లతోపాటు వినియోగించేవాళ్లు కూడా దొరికితే లోపలేయడం పక్కా. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీల్లో కనిపించకూడదు. ఇంతేకాదు, పరిమితికి మించి లిక్కర్ వాడినా నేరమే. అటు, నాన్ పెయిడ్ డ్యూటీ లిక్కర్ మీద కూడా ఫోకస్ పెట్టింది ఖాకీ శాఖ. గంజాయి విక్రయాల్లో స్టూడెంట్స్ కూడా ఉండడంతో కాలేజ్ యాజమాన్యాలు, హాస్టళ్ల ఓనర్స్‌తో మీటింగ్స్ పెట్టి క్లాసులు పీకారు పోలీసులు. ఇటు, ఏపీ, ఒడిషా, మహారాష్ట్ర నుంచి గంజాయి తరలిస్తున్నారన్న వార్తలతో అప్రమత్తమయ్యారు పోలీసులు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు పెట్టి వాహనాలను ఎక్కడిక్కడే తనిఖీ చేసి పంపిస్తున్నారు. ఈగల్ టీమ్స్, ఎస్ఓటీ పోలీసులు కంబైన్డ్ ఆపరేషన్స్ స్పీడప్ చేశారు. నిన్నటికి నిన్న హైదరాబాద్ రాయదుర్గంలో ఐదుగురిని అరెస్ట్ చేసి, 12 గ్రాముల ఓఆఓం, 7 గ్రాముల గంజాయి సీజ్ చేశారు. పబ్‌లపై కూడా నిఘా పెంచేశారు. రూల్స్ ఉల్లంఘించిన పబ్‌లపై కేసులు నమోదయ్యాయి. ఇటీవలే ఆపరేషన్ దూల్‌పేట్ పేరుతో జూలు విదిల్చి, వంద కేసులు నమోదు చేసింది. వరుస తనిఖీలతో డ్రగ్స్ ట్రాఫిక్ నియంత్రణలోకొచ్చి, గంజాయి అమ్మకాలు 90 శాతం తగ్గినట్టు లెక్కుంది. అయినా సరే, న్యూ ఇయర్ వేడుకలను తేలిగ్గా తీసుకోవడం లేదు పోలీసులు.

# ఏడాదిలో కండోమ్స్ కోసం లక్ష రూపాయిలు... వాడు మగాడురా బుజ్జీ

**ముంబై, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

మరికొద్ది రోజుల్లో 2025 కాలగర్భంలో కలిసిపోనుంది.. ఈ నేపథ్యంలో ఈ ఏడాదికి సంబంధించిన అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఈ కామర్స్ అనేది ప్రస్తుతం మన జీవితంతో అవినాభావ సంబంధాన్ని ఏర్పరచుకున్న నేపథ్యంలో.. ఈ కామర్స్ సంస్థలు తమ లావాదేవీలను వెల్లడిస్తుంటాయి. తమకు ఎదురైన అనుభవాలను పంచుకుంటాయి. మనదేశంలో ఈ కామర్స్ సంస్థలలో దిగ్గజ కంపెనీ ఇన్ స్టా మార్ట్ ఈ ఏడాదికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. ఆ సంస్థ వెల్లడించిన ఈ ఏడాది వార్షిక నివేదిక ప్రకారం.. అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బెంగళూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి అత్యంత కనిష్టంగా ఖర్చు పెట్టాడు. అతడు కేవలం పది రూపాయల ఆర్డర్ మాత్రమే ఇచ్చాడు. పది రూపాయల విలువైన ప్రింట్ అవుట్ కావాలని అతడు ఆర్డర్ పెట్టాడు. వాటిని మాత్రమే అతడు తెప్పించుకున్నాడు. ఈ ఏడాది ఇన్స్టా మార్ట్ లో అత్యంత కనిష్టమైన లావా దేవి ఇదేనని ఆ సంస్థ పేర్కొంది.. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ వ్యక్తి లేటెస్ట్ ఐఫోన్ కోసం ఏకంగా 4.3 లక్షలు ఖర్చు పెట్టాడు.. ఇది అత్యంత ఖరీదైన లావాదేవీ అని ఇన్స్టా మార్ట్ ప్రకటించింది. కేవలం అతడు ఫోన్ల కోసమే భారీగా ఖర్చు పెట్టాడని ఇన్స్టా వెల్లడించింది. మరోవైపు ఓ వ్యక్తి ఏడాదిలో 22 లక్షల ను వివిధ ఉత్పత్తుల కొనుగోలుకు ఖర్చు పెట్టాడు. ముంబై నగరానికి చెందిన ఓ వ్యక్తి దాదాపు 15.16 లక్షల విలువైన బంగారాన్ని కొనుగోలు చేశాడు. చెన్నై నగరానికి చెందిన ఓ వ్యక్తి క×డో×మ్ ల కోసం ఏకంగా లక్ష రూపాయలు ఖర్చు పెట్టాడు. ఇన్ స్టా మార్ట్ నివేదిక ప్రకారం మనదేశంలో టైర్ 2 నగరాలలో రాజ్ కోట్ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తోంది. ఇప్పటికే ఈ నగరం 10రెట్ల వృద్ధిని నమోదు చేసింది. లుధియానా ఏడు, భువనేశ్వర్ నాలుగు రెట్ల వృద్ధిని శ్రద్ధ చేసుకుంది.. ప్రజలు ఎక్కువగా ఆర్డర్ చేసిన వాటిల్లో కరివేపాకు మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత పెరుగు, గుడ్లు, పాలు, పండ్ల వంటివి ఉన్నాయి.. కేరళ రాష్ట్రంలోని కొచ్చి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 368 సార్లు కరివేపాకు కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ప్రకారం చూసుకుంటే రోజుకు సగటున ఒకసారి అతడు ఆర్డర్ పెట్టినట్టు అర్థమవుతుంది. బెంగళూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి తరచూ ఇన్ స్టా మార్ట్ లో కొనుగోలు జరిపాడు. అదే కాదు తనకు వస్తువులను డెలివరీ చేయడానికి వచ్చిన వ్యక్తికి ఏకంగా 68,600 టిప్ గా చెల్లించాడు. ఇక మిగతా తినుబండారాలు కూడా భారీగానే విక్రయమయ్యాయని ఇన్ స్టా మార్ట్ వెల్లడించింది. ఉదయం 7:00 నుంచి 11 గంటల వరకు.. సాయంత్రం 4గంటల నుంచి ఏడు గంటల వరకు తమకు ఆర్డర్లు ఎక్కువగా వచ్చినట్టు ప్రకటించింది.

# ఫోన్ ట్యాపింగ్ లో చిక్కులు తప్పవా

**హైదరాబాద్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం కీలక మలుపు తిరిగింది. విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం తన దూకుడును పెంచడంతో, ఈ వ్యవహారం ఇప్పుడు నేరుగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల ముంగిటకు చేరినట్లు కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా ఆరోపణలు వస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఉదంతం కేవలం ఒక క్రైమ్ కేసుగానే కాకుండా, రాజకీయ భూకంపంగా మారింది. సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ నేతృత్వంలోని సిట్ బృందం పకడ్బందీగా ఆధారాలు సేకరిస్తోంది. ఇటీవల కీలక నిందితుడు, మాజీ నిఘా విభాగం చీఫ్ టి. ప్రభాకర్ రావు విచారణలో వెల్లడించిన అంశాలు ఇప్పుడు గులాబీ బాస్ చుట్టూ ఉచ్చు బిగించేలా ఉన్నాయి. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే విపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, చివరకు సొంత పార్టీలోని అసంతృప్త నేతల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యంగా విదేశాల నుంచి విచారణకు సహకరిస్తున్నట్లు చెబుతున్న ప్రభాకర్ రావు, అప్పటి ప్రభుత్వంలోని అగ్రనేతల సూచనల మేరకే ఈ వ్యవస్థ నడిచినట్లు కీలక సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో నిధుల మళ్లింపును పర్యవేక్షించడానికి, ప్రతిపక్షాల వ్యూహాలను చిత్తు చేయడానికి ఈ ట్యాపింగ్ పరికరాలను వాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం మారబోతోందని తెలిసిన వెంటనే ఇంటెలిజెన్స్ కార్యాలయంలోని హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయడం ఈ కేసులో అతిపెద్ద నేరంగా వరిగణించబడుతోంది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, సిట్ అధికారులు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. త్వరలోనే రాజకీయంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభాకర్ రావుతో పాటు ఇతర నిందితుల స్టేట్‌మెంట్లలో వీరి పేర్లు ప్రస్తావనకు రావడంతో, అసలు ఈ




నిర్ణయాల వెనుక ఎవరున్నారు? దీనికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయి? అనే కోణంలో ప్రశ్నలు సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు. "చట్టం ఎవరికీ చుట్టం కాదు, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించాల్సిందే" అని ఆయన వ్యాఖ్యానించారు. నిజానిజాలు వెలుగులోకి రావాలని, బాధితులకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ యుద్ధంలా కాకుండా, ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశంగా బీజేపీ చిత్రీకరిస్తోంది. ఈ కేసు కేవలం నోటీసులతో ఆగిపోతుందా లేదా అరెస్టుల వరకు వెళ్తుందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కేసును లాజికల్ ఎండ్‌కు తీసుకెళ్లాలని పట్టుదలతో ఉంది. ఇది రాజకీయ కక్ష సాధింపు అని బీఆర్ఎస్ వాదిస్తున్నప్పటికీ, సాంకేతిక ఆధారాలు బలంగా ఉంటే తప్పించుకోవడం కష్టమే. ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌ల నుండి రికవరీ చేసిన డేటా, నిందితుల మధ్య జరిగిన వాట్సాప్ చాట్స్ ఈ కేసులో కీలకం కానున్నాయి. తెలంగాణ రాజకీయ చరిత్రలో ఇదొక చీకటి అధ్యాయంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత గోప్యతను హరించడం క్షమించరాని నేరం. ఒకవేళ సిట్ సేకరించిన ఆధారాలు కోర్టులో నిలబడితే, బీఆర్ఎస్ అగ్రనాయకత్వం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోక తప్పదు. వచ్చే కొన్ని వారాలు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానున్నాయి.

# నేను ఏ పార్టీలో వుంటే ఆ పార్టీ గెలుస్తుంది ఎమ్మెల్యే దానం

హైదరాబాద్ లక్ష్యం న్యూస్



ఖైతరాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హాట్ కామెంట్స్ చేసారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవ్వరు ఏ పార్టీ లో ఉన్నారో నాకు తెలియదు కానీ... నేను మాత్రం కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నానని అన్నారు. జీహెచ్ఎంసి పరిధి ఓఆర్ఆర్ వరకు విస్తరించడం తో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుంది. ఎంఐఎం తో కలుపుకొని కాంగ్రెస్ 300 డివిజన్ లలో గెలుస్తుంది. నేను ఏ పార్టీ లో ఉంటే ఆ పార్టీ గెలుస్తుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 300 డివిజన్ లను తిరుగుతా. కాంగ్రెస్ పథకాలకు ప్రజల వివరిస్తానని అన్నారు.

## సోషల్ మీడియా వారియర్స్ ఆర్తనాదాలు




విశాఖపట్టణం డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

వైసీపీ కార్యకర్తలు సాయం కోసం అల్లాడిపోతున్నారు. వైసీపీ కోసం విదేశాల్లోఉన్నా కెరీర్ ను నిర్లక్ష్యం చేసి మరీ పార్టీ కోసం పని చేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ కు గురైతే కనీసం పార్టీ నుంచి పట్టించుకునేవారు లేకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవలి కాలంలో ఇలాంటి వారు పెరిగిపోతున్నారు. కానీ పార్టీ నుంచి మాత్రం సాయం అందకపోవడంతో వారిని ఆందోళనకు గురి చేస్తోంది.చదువు కోసమో.. ఉద్యోగం కోసమో అమెరికాకు వెళ్లిన కృష్ణారెడ్డి అనే వైసీపీ కార్యకర్త.. అక్కడి నుంచి సోషల్ మీడియా వారియర్ గా పని చేస్తూంటారు. కూటమి నేతలను ట్రోల్ చేయడం, అసభ్యంగా పోస్టులుపెట్టడం వంటివి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు కామన్ కాబట్టి విదేశాల్లో ఉన్నా అవన్నీ చేస్తూంటాడు. అయితే హఠాత్తుగా అతను బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు.డల్లాస్‌లో జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు కృష్ణారెడ్డికి వైద్య సాయం కోసం వెయ్యి డాలర్లు ఇచ్చారు. ఆయన వ్యక్తిగతంగా సాయం చేశారు. కృష్ణారెడ్డి వైద్య ఖర్చుల భారం భారీగా ఉండటంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు 'ఉనీఈబీనిటఓవ' ద్వారా విరాళాలు సేకరిస్తున్నారు. రెండున్నర లక్షల డాలర్లు సాయంకావాలని కోరుతున్నారు. కొంత మంది స్పందిస్తున్నారు. కానీ పార్టీ పరమైన సాయం ఇంకా ప్రకటన రాలేదు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పార్టీ కోసం పనిచేసిన కృష్ణారెడ్డికి సహాయం చేయాలని ఆయన కుటుంబసభ్యులు ఎన్ఆర్ఐ వైసీపీ శ్రేణులు, అభిమానులను కోరుతున్నారు.అమెరికాలోనే కాదు.. ఏపీలోనూ వైసీపీ కార్యకర్తలు ఇలాంటి కష్టాల్లో పడితే పట్టించుకునేవారు లేకుండా పోయింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు శ్యామ్ కలకడ అనే సోషల్ మీడియా వారియర్ ను అలాగే వదిలేయడంతో ఆయన చనిపోయారు. ఇప్పుడు విపక్షంలో ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. చివరికి ఎవరికి వారు లోకేష్ సాయం కోరుతూ ట్వీట్లు పెట్టి కొంత మంది సాయం పొంది ప్రాణాలు కాపాడుకున్నారు. కానీ వైసీపీ నుంచి మాత్రం ఎలాంటి మద్దతూ లభించడం లేదు. ఇది వారి క్యాడర్ ను బాధిస్తోంది.

## వాజ్ పేయి విగ్రహంతో మొదలు

విజయవాడ, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విగ్రహాల రాజధానిగా రూపుదిద్దుకుంటోంది. అధికార కూటమిలోని పార్టీలు తమ నాయకులను గౌరవించుకుంటూ భారీ విగ్రహాలను ప్రతిష్టించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. బీజేపీ ఇప్పటికే అటల్, మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వాజ్‌పేయి విగ్రహాలను ఏర్పాటు చేస్తుండగా, అమరావతిలోని వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు సమీపంలో ఒక భారీ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పనుంది. ఈ విగ్రహ ఆవిష్కరణ ఈ నెల 25న జరగనుందని, కేంద్ర మంత్రి అమిత్ షా హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.ఔఆంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ ఆధ్వర్యంలోని ఏపీ ప్రభుత్వం.. రాష్ట్ర నూతన రాజధానిలో బీజేపీ దిగ్గజ దివంగత నేత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం పెరుగుతుందని టీడీపీ భావిస్తోంది. అభివృద్ధి, సమన్వయం, ప్రజాస్వామ్య విలువలతో కూడిన పాలనకు ప్రతిరూపంగా వాజ్‌పేయిని భావిస్తూ.. అదే దిశలో అమరావతిని ముందుకు నడిపించాలన్న సందేశం ఇందులో ప్రతిఫలిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా వెంకటపాలెంలో ఏర్పాట్ల చేయబోయే వాజ్‌పేయి విగ్రహ ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీ.వీ.ఎన్. మాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో అమరావతిలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న తొలి విగ్రహం వాజ్‌పేయిదే కావడం గర్వకారణమని చెప్పారు. అందరికీ స్ఫూర్తి, ప్రేరణ కలిగించేలా వాజ్‌పేయి విగ్రహం ఉండబోతుందని మాధవ్ పేర్కొన్నారు.14 అడుగుల ఎత్తులో కాంస్యంతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మాధవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలోని ఇతర కార్యక్రమాల కారణంగా హాజరుకావడం లేదని చెప్పారు. అయితే ఢిల్లీ నుంచి పలువురు కేంద్ర నాయకులు ఆవిష్కరణ కార్యక్రమానికి రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నట్లు మాధవ్ వెల్లడించారు. అమరావతిలో వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు కేవలం ఒక విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాదని, భవిష్యత్ రాజధానికి ఒక ఆలోచనాత్మక ఆరంభమని బీజేపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# సిబిఐ వలలో

## టిడిపి మాజీ ఎంపీ వారసులు!




తిరుపతి, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

దివంగత డీకే ఆదికేశవుల నాయుడు పేరు మరోసారి ప్రముఖంగా వినిపించింది. ఆయన వారసులు సిబిఐ వలలో పడ్డారు. 2019లో జరిగిన రియల్ట రఘునాథ్ అనుమానాస్పద మృతి కేసులో ఆది కేశవులు కుమారుడు డీకే శ్రీనివాస్, కుమార్తె కల్పజాను సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. వీరితోపాటు అప్పటి డిఎస్పి మోహన్ ను కూడా అదుపులో తీసుకున్నారు. రఘునాథ మృతి వెనుక ఆర్థిక లావాదేవీలు, బెదిరింపులు ఉన్నాయన్న ఆరోపణలపై సుదీర్ఘ దర్యాప్తు కొనసాగింది. అందులో భాగంగానే ఈ అరెస్టులు జరిగాయి. రాజకీయంగా దూరంగా ఉన్న డీకే కుటుంబం ఇప్పుడు ఈ ఘటనతో మళ్లీ వెలుగులోకి వచ్చింది.2019 నాటి కేసు ఇది. డీకే ఆదికేశవులు నాయుడుకు సన్నిహితుడు రఘునాథ్. ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మొదట బెంగళూరు పోలీసులు దర్యాప్తు చేశారు. ఆ తర్వాత బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో దర్యాప్తును సిబిఐ చేశారు. సుప్రీంకోర్టు సైతం సీబీఐ దర్యాప్తునకు ఓకే చెప్పడంతో రంగంలోకి దిగిన అత్యున్నత విచారణ సంస్థ ఈ కేసులో విచారణ చేపట్టింది. అందుకే కీలక అరెస్టులు జరిపినట్లు తెలుస్తోంది. టిటిడి చైర్మన్ పోస్ట్ తో పాటు తిరుపతి ఎంపీగాను పనిచేశారు డీకే ఆదికేశవులు నాయుడు. సుదీర్ఘకాలం టిడిపిలోనే పనిచేశారు.డీకే ఆదికేశవుల నాయుడుకు కర్ణాటకలోవిలువైన ఆస్తులు ఉండేవట. బెంగళూరు తో పాటు ఇతర ప్రాంతాల్లో భారీగా ఆస్తులు ఉండేవని తెలుస్తోంది. మరోవైపు రఘునాథ్ కూడా బెంగళూరు పరిసర ప్రాంతాల్లో స్థితిమంతుడుగా ఉండేవారు. 2013లో ఆదికేశవులు మృతి చెందిన తర్వాత రఘునాథ్ ఆయనకు చెందిన అనేక ఆస్తులను తన అధీనంలోకి తీసుకున్నారు. వాటిని తమ పేర్ల మీద బదలాయించాలని.. తండ్రి ఆస్తులకు తాము వారసులమని అప్పట్లో శ్రీనివాస్, కల్పజ, మరికొందరు రఘునాథ్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2019 మే లో రఘునాథ్ అనుమానాస్పద స్థితి లో మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే నిందితులుగా ఉన్న ఆది కేశవులు వారసులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి దర్యాప్తును నీరుగాచుతున్నారని మృతుడి బంధువులు ఆరోపించారు. ఈ కేసును సిబిఐ కి బదలాయించాలంటూ కర్ణాటక కోర్టుకు ఆశ్రయించారు. సిబిఐ రంగంలోకి దిగడంతో వీరి అరెస్టు జరిగింది. డీకే ఆదికేశవులు టిడిపి నుంచి ఎంపీ అయ్యారు. టీటీడీ చైర్మన్ గాను వ్యవహరించారు.

# పవన్ జాతీయ స్థాయిలో ముద్ర...

కాకినాడ డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జాతీయస్థాయిలో సైతం తన ముద్రను చాటుకుంటున్నారు. జాతీయస్థాయి రాజకీయాలను శాసిస్తున్న ఆయన ఇప్పుడు ఏపీలో నిర్వర్తిస్తున్న శాఖలను సైతం ముందంజలో తీసుకెళ్తున్నారు. ఏపీలో ఆయన నిర్వహిస్తున్న పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయస్థాయిలో నంబర్ వన్ గా నిలిచింది. గతంలో జాతీయస్థాయిలో 23వ స్థానంలో ఉన్న ఏపీ 22 స్థానాలను మెరుగుపరుచుకొని ఒకటో స్థానంలో నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. నేషనల్ మీడియాలో సైతం ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.రాజకీయంగాను తనదైన మార్క్ చూపిస్తున్నారు పవన్ కళ్యాణ్. ఏపీలో కూటమి కట్టడంలో ఆయనదే కీలక పాత్ర. అప్పటివరకు బిజెపితో పాటు టిడిపి మధ్య గ్యాప్ ఉండేది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి దూరం చేయాలంటే మూడు పార్టీల కలయికను ముందే గుర్తు చేశారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేస్తే



సంఘీభావం తెలిపి నేరుగా టిడిపితో పొత్తు ఉంటుందని సంచలన ప్రకటన చేశారు. బిజెపిని కూటమిలోకి తేవడంలోనూ.. తెలుగుదేశం పార్టీని ఎన్డీఏలో చేర్చడంలోనూ చురుకైన పాత్ర పోషించారు. ఏపీలో మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ గా నిలవగా.. జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావడానికి కూడా ఒక విధంగా ఏపీ కారణం. ఇదంతా పవన్ కళ్యాణ్ కృషి ఫలితం.ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదా దక్కింది. అటు పవన్ కళ్యాణ్ సైతం తనకు గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలు కావాలని కోరారు. అందుకే పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి తో పాటు అటవీ శాఖను ఇచ్చారు చంద్రబాబు. దాదాపు 5 శాఖలు పవన్ కళ్యాణ్ వద్ద ఉన్నాయి. ఆ శాఖల విషయంలో పవన్ కళ్యాణ్ కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. దీంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులు గ్రామీణ శాఖలకు కేటాయిస్తూ.. అభివృద్ధికి బాటలు వేశారు పవన్ కళ్యాణ్. పల్లె పండుగ పేరుతో రికార్డు స్థాయిలో గత రెండేళ్లుగా అభివృద్ధి పనులు చేశారు. దీంతో గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరాయి. అందుకే జాతీయస్థాయిలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ నెంబర్ వన్ గా నిలిచింది. ఈ క్రెడిట్ మాత్రం వన్ అండ్ ఓన్లీ పవన్ కళ్యాణ్.

# వై.ఎస్.జగన్ అక్రమాస్తుల కేసు మళ్లీ మొదటికి

విజయవాడ, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు దశాబ్ద కాలంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లోనే కాకుండా, న్యాయ వ్యవస్థలోనూ ఒక సంచలనంగా మారింది. 2011లో ప్రారంభమైన ఈ కేసు విచారణ, అనేక మలుపులు తిరుగుతూ నేటికీ ఒక కొలిక్కి రాలేదు. తాజాగా నాంపల్లి సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి. రఘురాం బదిలీ అవ్వడం, ఆయన స్థానంలో కె. పట్టాభిరామారావు నియామకం జరగడంతో ఈ కేసు విచారణ మళ్లీ మొదటికి వచ్చిందనే చర్చ మొదలైంది. ఈ కేసు విచారణ నత్తనడకన సాగడానికి అనేక కారణాలున్నాయి.కేసు విచారణలో ఎదురవుతున్న అతిపెద్ద అవరోధం న్యాయమూర్తుల బదిలీలు. జగన్ అక్రమాస్తుల కేసులో వేల పేజీల డాక్యుమెంట్లు, వందలాది సాక్ష్యాలు, 11 ఛార్జ్‌షీట్లు ఉన్నాయి. ఒక న్యాయమూర్తి ఈ కేసు పూర్వాపరాలను అర్థం చేసుకుని, విచారణను ఒక దశకు తీసుకొచ్చే సమయానికి వారు బదిలీ అవుతున్నారు. కొత్తగా వచ్చే న్యాయమూర్తి మళ్లీ మొదటి నుండి కేసును అధ్యయనం చేయాల్సి రావడం వల్ల విచారణ ప్రక్రియ నిరంతరం జాప్యం అవుతోంది.సీబీఐ ఈ కేసులో దాదాపు 11 ప్రధాన ఛార్జ్‌షీట్లు దాఖలు చేసింది. ఇందులో పెట్టుబడులు, క్విడ్ ప్రో కో భూ కేటాయింపులు వంటి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయి. నిందితులు తమపై ఉన్న ఆరోపణలను కొట్టివేయాలని కోరుతూ డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడం వల్ల ప్రధాన విచారణ ప్రారంభం కావడం లేదు. అంతేకాక, విచారణ జరుగుతున్న ప్రతిసారీ ఏదో ఒక సాంకేతిక కారణాన్ని చూపుతూ అనుబంధ పిటిషన్లు వేయడం వల్ల కోర్టు సమయం వృథా అవుతోంది.కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ , ఈడీ ( లపై కూడా పలు విమర్శలు ఉన్నాయి. విచారణను వేగవంతం చేయడంలో ఈ సంస్థలు విఫలమవుతున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లు లేదా వ్యూహాత్మక జాప్యం వల్లనే సీబీఐ కోర్టులో గట్టిగా వాదనలు వినిపించడం లేదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలనాపరమైన కారణాలను చూపుతూ వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు పొందేవారు. ప్రధాన నిందితులు కోర్టుకు హాజరు కాకపోవడం, వారి తరపు న్యాయవాదులు వాయిదాలు కోరడం వల్ల విచారణ ముందుకు సాగడం లేదు. సీబీఐ కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు, నిందితులు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించి స్టే తీసుకురావడం లేదా విచారణపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల విచారణ ప్రక్రియ నిలిచిపోతోంది. ఒక ఛార్జ్‌షీట్‌పై విచారణ జరుగుతున్నప్పుడు మరొక దానిపై స్టే రావడం వల్ల గందరగోళం ఏర్పడుతోంది.న్యాయమూర్తి కె. పట్టాభిరామారావు బాధ్యతలు చేపట్టడంతో, ఈ కేసు మరోసారి కీలకాంశంగా మారింది. అయితే, కొత్త న్యాయమూర్తి ఈ భారీ కేసును ఎంత వేగంగా అర్థం చేసుకుంటారు, దర్యాప్తు సంస్థలు ఎంతటి సహకారాన్ని అందిస్తాయి అనే దానిపైనే ఈ కేసు భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సామాన్య ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం కలగాలంటే, ఇలాంటి కీలక కేసుల్లో విచారణ కాలపరిమితితో కూడి ఉండాలని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గొల్లపూడిలో శాటిలైట్ రైల్వేస్టేషన్...

విజయవాడ, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

గొల్లపూడిలో కొత్త శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రిని కోరారు. దీనివల్ల విజయవాడ స్టేషన్‌పై భారం తగ్గుతుందని, అమరావతి కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. అలాగే, కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద నీటి సమస్యను పరిష్కరించి, రైళ్ల రాకపోకలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై రైల్వే మంత్రి నిర్ణయం కీలకం కానుంది.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా శాటిలైట్ రైల్వే స్టేషన్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గొల్లపూడి సమీపంలో శాటిలైట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.. వినతిపత్రం సమర్పించారు. గొల్లపూడిలో శాటిలైట్/హాల్ట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తే విజయవాడ రైల్వేస్టేషన్ పై భారం తగ్గుతుందని ఎంపీలు వివరించారు. ఈ శాటిలైట్ స్టేషన్ ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం బల్బ్‌లైన్స్ చుట్టూ ఖాళీ స్థలాలున్నాయని, వాటిని రైల్వే అవసరాలకు సులభంగా సేకరించవచ్చని రైల్వేమంత్రికి వివరించారు. ఈ ప్రాంతం కొత్త రైలు, వాయుమార్గాలతో అనుసంధానం కానుందని.. అమరావతి రైల్వేలైన్ నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. ఈ ప్రాంతం విజయవాడ నగరానికి అన్ని సౌకర్యాలకు సెంటర్‌గా ఉంది కాబట్టి, గొల్లపూడిలో హాల్ట్/శాటిలైట్ స్టేషన్ నిర్మించాలన్నారు.అలాగే అంతేకాదు కొండపల్లి రైల్వేస్టేషన్ దగ్గర నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుంచి కృష్ణా మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్‌పై నీరు చేరకుండా నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఎంపీలు కోరారు. ఈ రెండు సమస్యల పరిష్కారం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుండి విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్‌పై మురుగునీరు, వర్షపునీరు నిలిచిపోవడం వల్ల రైళ్ల రాకపోకలకు భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారు వివరించారు.చిన్నపాటి వర్షం వచ్చినా ఇక్కడ నీరు నిలిచిపోతోందని, దీనివల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రికి తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించడానికి, ట్రాక్ పక్కన డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు నిర్మించి వర్షపునీరు సులభంగా వెళ్లిపోయేలా చూడాలని వారు కోరారు. ఇందుకోసం వెంటనే నిధులు కేటాయించి, పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రయాణికుల భద్రత కూడా మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మరి ఎంపీల ప్రతిపాదనలపై రైల్వే మంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.'కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్ వెంట మురుగునీరు, వర్షపు నీరు నిల్వ అవుతున్న సమస్యలను కూడా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి గారికి వివరించాను. వర్షాకాలంలోనే కాకుండా సాధారణ వర్షపాతం సమయంలో కూడా శాస్త్రీయంగా రూపొందించిన డ్రైనేజ్ నెట్వర్క్, క్రాస్ డ్రైనేజ్ నిర్మాణాలు, కాలువల అనుసంధానం లేకపోవడం వల్ల ట్రాక్ వెంట మురుగు నీరు నిల్వవుంటుందని తెలియజేశాను.. ఈ నీటి నిల్వల వల్ల స్థానిక నివాసితులు, పరిశ్రమలు ముఖ్యంగా కృష్ణ మిల్క్ యూనియన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపాను. ఈ ప్రతిపాదనకు అమల్లోకి వస్తే విజయవాడ నగరంలో రైల్వే రవాణా మరింత సవ్యంగా మారడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, రైల్వే భద్రత, పరిశ్రమలు, స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆశభావం వ్యక్తం చేశాను.. ఈ ప్రతిపాదనలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించారు' అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

# ఎడ్యూసిటీకి 1000 కోట్ల భూమి విరాళం

విజయనగరం, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

విశాఖపట్నం - విజయనగరం సరిహద్దుల్లో ఏవియేషన్ ఎద్యు సిటీ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఇటీవలే ఒప్పందం కుదిరింది. జీఎంఆర్ గ్రూప్ - మాన్సాస్ ట్రస్టు ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు చేయనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టు కోసం మాన్సాస్ ట్రస్టు తరుపున రూ.1000 కోట్లు విలువైన 136.63 ఎకరాల భూమిని దానంగా ఇచ్చేందుకు పూసపాటి వంశీయులు అంగీకరించారు. ఈ ప్రాజెక్టుకు తమ వంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరుతున్నారు.పూసపాటి వంశీయులు మరోసారి తమ పెద్ద మనసు చాటుకున్నారు. భావితరాల భవిష్యత్ కోసం సుమారు రూ.1000 కోట్లు విలువైన భూమిని దానంగా అందించారు. విశాఖపట్నం - విజయనగరం సరిహద్దుల్లోఏవియేషన్ ఎద్యుకేషన్ సిటీనిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే. జీఎంఆర్ గ్రూప్. మాన్సాస్ ట్రస్టు ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. ఇటీవలే మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్ - మాన్సాస్ ఎద్యు సిటీ ప్రాజెక్టుకు ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం 160 ఎకరాల విస్తీర్ణంలో క్యాంపస్ ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ఏవియేషన్ ఎద్యు సిటీ కోసం పూసపాటి వంశీయులు రూ.1000 కోట్లు విలువైన భూమిని దానంగా అందించారు.ఈ ఏవియేషన్ ఎద్యుసిటీ ప్రాజెక్టు కోసం 136.63 ఎకరాలు భూమిని అందించేందుకు మాన్సాస్ ట్రస్టు ముందుకు వచ్చింది. విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం వద్ద ఉన్న ఈ భూమిని ఏవియేషన్ ప్రాజెక్టుకు ఇచ్చేందుకు పూసపాటి వంశీయురాలు, అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో జీఎంఆర్ - మాన్సాస్ ఎద్యు సిటీ ప్రాజెక్టుకు పూసపాటి రాజవంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని అదితి గజపతిరాజు కోరారుమరోవైపు విజయనగరం జిల్లా భోగాపురం వద్దఅల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. 2026 మే లేదా ఆగస్ట్ నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు విమానయాన శాఖ చర్యలు చేపడుతోంది. అయితే విమానయాన రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా.. భోగాపురం సమీపంలో ఏవియేషన్ ఎద్యుకేషన్ సిటీని ఏర్పాటుచేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏవియేషన్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేయించాలని లక్ష్యంయా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రైతుల వద్ద నుంచి సేకరించిన భూమి లేదా ప్రభుత్వ భూములలో ఈ ఎద్యు సిటీని ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయం తీసుకుంది.

## పాకిస్తాన్ కు ట్రంప్ అల్టిమేటం

న్యూయర్క్, డిసెంబర్ 24, లక్ష్యం న్యూస్

పాకిస్తాన్ ప్రస్తుతం విచిత్ర పరిస్థితి ఎదుర్కొటోంది. కరవ మంటే కప్పకు కోపం.. విడవ మంటే పాముకు కోపం అన్నట్లుగా మారిపోయింది. పెద్దలు మంచివారితో స్నేహం చేయమంటారు. ఎందుకంటే తాను కూడా బాగుపడతారని, కానీ పాకిస్తాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్నేహితుడి భావిస్తున్నారు. అయితే పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌కు తాజాగా ఓ అల్టిమేటం జారీ చేశారు. గాజాలోని హమాస్ ఉగ్రవాదులను అంతం చేయడానికి పాకిస్తాన్ సైనికులను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కోరిలేషన్ ఆఫ్ ముస్లిం సోల్జర్స్ (సీఎంఎస్) కూటమి ఏర్పాటుతో ఈ ప్రణాళిక మరింత తీవ్రతరం అవుతోంది.పాకిస్తాన్‌లో 7 లక్షల మంది సైనికులు ఉండటం ప్రధాన కారణం. ఇతర ముస్లిం దేశాలతో పోల్చితే ఇక్కడే అత్యధిక సైన్యం ఉంది. అంతేకాకుండా, ట్రంప్‌కు ఆసిమ్ మునీర్‌పై పూర్తి నమ్మకం ఉంది. 'నా ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తారు' అనే విశ్వాసంతో ఒత్తిడి పెంచారు. చేయకపోతే ఆర్థిక, సైనిక సహాయాలను ఉపసంహరిస్తామని హెచ్చరించారు.పాకిస్తాన్ ప్రజలు పాలస్తీనాకు బలమైన మద్దతు ప్రదర్శిస్తున్నారు. ఇక్కడి సైన్యం హమాస్‌పై దాడి చేస్తే, ఇస్లామిక్ సమాజంలో పాకిస్తాన్‌కు వ్యతిరేకత పెరుగుతుంది. ఇప్పటికే ఇమ్రాన్ ఖాన్ అనుచరులతో ఆసిమ్ మునీర్ పోరాడుతున్నారు. గాజా మిషన్‌కు సైన్యం పంపితే, విపక్ష పార్టీలు ఏకమై మునీర్‌పై తిరుగుబాటు ప్రారంభించే ప్రమాదం

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO